ప్రజాశక్తి
శనివారం 29 నవంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రమాదేవి

నేటి సమాజానికి మార్గదర్శి పూలే..

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రమాదేవి

ప్రజాశక్తి-బాపట్ల

నేటి సమాజానికి మార్గదర్శిగా మహాత్మ జ్యోతిరావు పూలే నిలిచారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి అన్నారు. బాపట్లలోని ప్రజా సంఘాల కార్యాలయంలో శుక్రవారం జరిగిన పూలే వర్ధంతి సందర్భంగా జరిగిన సభలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. 150 సంవత్సరాల క్రితమే సామాజిక వివక్షతకు, అంటరానితనానికి, కుల దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పూలే అని అన్నారు. మహిళా ఉద్ధరణకు వారి చదువు కోసం వితంతు పునర్వివాహాల కోసం మహిళా విద్య కోసం జీవితాంతం పోరాటం చేశారని, ముందుగా తన భార్యను చదివించి ఆమె ద్వారా స్త్రీ విద్యను ప్రోత్సహించే విధంగా కషి చేశారని చెప్పారు. అందువల్ల ఆయన మార్గదర్శిగా వున్నారని పేర్కొన్నారు. నేడు కూడా పై రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాటం చేయవలసిన అవసరం మరింత పెరిగిందని వివరించారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషికి ఆనాడే మహాత్మా అని బిరుదుని సత్కరించారని, దేశంలో మొట్ట మొదటి సాంఘిక సంస్కర్త పూలే అని ఆమె వివరించారు తొలుత పూలే దంపతుల చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, నాయకులు టి.కృష్ణమోహన్, మజుందార్, మణిలాల్, బాబురావు, కొండయ్య, శరత్, రామారావు, వసంతరావు పాల్గొన్నారు.

ముందుకు సాగని రబీ

- రబీ సాధారణ విస్తీర్ణం 1.43 లక్షల ఎకరాలు
- సాగైన పంటలు 19.94 శాతమే..
- లోటు వర్షపాతం నమోదు
- ఆందోళనలో రైతన్నలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో రబీ -2025 ముందుకు సాగని పరిస్థితులు నెలకొన్నాయి. రబీ సాధారణ విస్తీర్ణం 1,43,443 ఎకరాలు కాగా ప్రస్తుతం జిల్లాలో 28,605 ఎకరాలలో వివిధ పంటలు సాగయ్యాయి. దీంతో సాగు విస్తీర్ణం 19.94 శాతంగా నమోదైంది. లోటు వర్షపాతం కారణంగా సాగు విస్తీర్ణం తక్కువగా సాగైంది. దీంతో రైతన్నలు ఆందోళనలో ఉన్నారు.

జిల్లాలో రబీ సాగుకు ఆదిలోనే ఆటంకాలు ఎదురవుతున్నాయి. లోటు వర్షపాతం ఒక కారణం కాగా, మరో వైపు ఇటీవల కురిసిన వర్షాలతో పొలాలలో వర్షపు నీరు నిల్వ ఉండటం మరో కారణంగా కనిపిస్తోంది. ప్రధానంగా రబీలో కంది, శనగ, పెసలు, మినుములు, వరి, జొన్న, మొక్కజొన్న , మిర్చి పంటలను రైతులు సాగు చేస్తారు. సాధారణ వర్షపాతం కంటే తక్కువ నమోదు కావటంతో రైతాంగం ఆందోళన పడుతున్నారు.

28,605 ఎకరాల్లో పంటల సాగు

రబీ సాగు విస్తీర్ణం 1,43,442 ఎకరాలు కాగా ఇప్పటివరకు 28,603 ఎకరాలలో వివిధ పంటలు సాగయ్యాయి. ప్రధానంగా శనగ 43,973 ఎకరాలు సాధారణ విస్తీర్ణం కాగా 6,396 ఎకరాలలో సాగైంది. మినుములు సాధారణ విస్తీర్ణం 26,342 ఎకరాలు కాగా, 3,539 ఎకరాలు పంట సాగైంది. కంది సాధారణ విస్తీర్ణం 932 ఎకరాలు కాగా ఇప్పటి వరకు కేవలం 68 ఎకరాలలో మాత్రమే రైతులు పంట వేశారు. వరి సాధారణ విస్తీర్ణం 19,144 ఎకరాలు కాగా 4,280 ఎకరాలలో రైతులు పంట వేశారు. జొన్న సాధారణ విస్తీర్ణం 3,371 ఎకరాలు కాగా ఇప్పటివరకు 1,304 ఎకరాలలో పంట సాగైంది. మొక్కజొన్న సాధారణ విస్తీర్ణం 5626 కాగా 4574 ఎకరాలలో రైతులు పంట వేశారు. నువ్వులు సాధారణ విస్తీర్ణం 1698 ఎకరాలు కాగా కేవలం 54 ఎకరాలలో రైతులు సాగు చేశారు. పొద్దు తిరుగుడు సాధారణ విస్తీర్ణం 557 ఎకరాలు కాగా ఇప్పటి వరకు కేవలం రెండు ఎకరాలలో పంట వేశారు. వేరుశనగ సాధారణ విస్తీర్ణం 442 ఎకరాలు కాగా 10 ఎకరాలలో పంట సాగైంది.

లోటు వర్షపాతం నమోదు

రబీ సాగుకు లోటు వర్షపాతం నమోదు కావటం ఒక కారణంగా కనిపిస్తోంది. నైరుతి రుతుపవనాల కారణంగా వర్షాలు పుష్కలంగా కురిశాయి. ఈశాన్య రుతుపవనాల కారణంగా లోటు వర్షపాతం నమోదైంది. సెప్టెంబర్‌లో సాధారణ వర్షపాతం 129 మిల్లీమీటర్లు కాగా 139 మిల్లీమీటర్లు కురిసింది. అక్టోబర్‌లో సాధారణ వర్షపాతం 207 మిల్లీమీటర్లు కాగా 392 మిల్లీమీటర్లు కురిసింది. దీంతో 89 శాతం అధికంగా వర్షం కురిసింది. నవంబర్‌లో సాధారణ వర్షపాతం 138 మిల్లీమీటర్లు కాగా ఇప్పటి వరకు కేవలం 9 శాతం వర్షం కురిసింది. 93 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. దీంతో పాటు ఇటీవల కురిసిన వర్షాలు, మొంథా తుపాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలతో పంట పొలాలలో నీరు నిలిచిపోవటంతో పంటల సాగు ఆలస్యమవుతోంది. ఇప్పుడిప్పుడే పంట పొలాలు ఆరటంతో పంటల సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు.

అందుబాటులో ఎరువులు

రబీ సాగుకు అవసరమైన ▶ 2లో

ఆర్టీసీ బస్సు బోల్తా

13 మందికి తీవ్ర గాయాలు

- పలువురికి స్వల్ప గాయాలు..
- వైద్యశాలకు క్షతగాత్రుల తరలింపు..
- సహాయక చర్యల్లో పలు శాఖల అధికారులు

బోల్తా పడిన బస్సు

గాయపడిన బాలుడు

ప్రజాశక్తి-పెద్దారవీడు, పెద్దదోర్నాల

ఆర్‌టిసి బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న వారిలో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. మరికొందరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటన పెద్దారవీడు మండలంలోని మద్దలకట్ట గ్రామ సమీపాన గుంటూరు-కర్నూలు జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం 11:30 గంటల ప్రాంతంలో జరిగింది. ప్రమాదం పెద్దదే అయినా... ప్రాణ నష్టం లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. నూజివీడు ఆర్‌టిసి డిపోకు చెందిన ఎపి39జడ్ 0358 నెంబరు గల బస్సు నూజివీడు నుండి శ్రీశైలం బయలుదేరింది. ప్రమాద సమయంలో డ్రైవర్ శివయ్యతో సహా 24 మంది ప్రయాణీకులు ఉన్నారు. మద్దలకట్ట గ్రామ సమీపంలోని మూల మలుపు వద్ద వేగం తగ్గకపోవడంతో బస్సు అదుపుతప్పింది. దీంతో బస్సు పల్టీలు కొట్టింది. అందులోని ప్రయాణీకుల కేకలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. గ్రామ సమీపాన ప్రమాదం జరగడంతో ఆ గ్రామస్తులు సంఘటనాస్థలానికి పరుగులు పెట్టారు. సహాయక చర్యలతో ప్రయాణీకులను బయటకు తీసుకురాగలిగారు. ప్రమాద విషయాన్ని పోలీసులకు తెలిపారు. యర్రగొండపాలెం, పెద్దారవీడు, పెద్దదోర్నాల ప్రాంతాల్లోని 108 అంబులెన్స్ వాహనాలు చేరుకున్నాయి. మార్కాపురం డిఎస్‌పి డాక్టర్ యు.నాగరాజు, యర్రగొండపాలెం సిఐ అజయ్ కుమార్, పెద్దారవీడు ▶ 2లో

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

నిర్లక్ష్యం వహిస్తే సహించం..

మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ విజయవంతానికి కృషి: కలెక్టర్

2లో

క్రీడాకారులను అభినందిస్తున్న ఎస్పీ ఉమామహేశ్వర్

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో

మెడల్స్ సాధించడం అభినందనీయం

2లో

ముందుకు సాగని రబీ

(మొదటిపేజీ తరువాయి)

ఎరువులు అందుబాటులో ఉన్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్‌ఫెడ్, రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయి. అవసరమైన ఎరువుల కోసం ఇండెంట్ వ్యవసాయ శాఖ కమిషనర్‌కు పంపించాం. రబీ సీజన్‌లో రైతులు ఎవరూ ఎరువులు కోసం ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నాం.

క్షతగాత్రులను పరామర్శిస్తున్న డిఎస్‌పి నాగరాజు

ఆర్టీసీ బస్సు బోల్తా..

13 మందికి తీవ్ర గాయాలు

(మొదటిపేజీ తరువాయి)

ఎస్ఐ వి సాంబ శివయ్య, పెద్దదోర్నాల ఎస్ఐ వి మహేష్ ఇతర పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అంబులెన్స్ వాహనాల్లో క్షతగాత్రులను సమీపంలోని పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆ తరువాత ఆర్‌టిసి ఆర్ఎం జి సత్యనారాయణ, మార్కాపురం డిపో మేనేజర్ ఎఎస్ నరసింహులు, పెద్దారవీడు తహశీల్దారు బి దిలీప్‌కుమార్ చేరుకొని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఇతర ప్రయాణికులను గమ్యం చేర్చేందుకు మరో బస్సును సిద్ధం చేసి పంపారు.

ఓ క్షతగాత్రుడిని వైద్యశాలకు తరలిస్తున్న సిబ్బంది

ప్రమాదంలో గాయపడిన వారిలో శివపురానికి చెందిన బి యల్లనాయుడు, బళ్లారికి చెందిన మల్లేష్, వైజాగ్‌కు చెందిన హర్షవర్ధన్, బసవరాజు, ఎం గణేష్, షేక్ సలీం, ఎం కనకరాజు, కె రామ్, ఆయన కుమారుడు కె శివ, పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాకు చెందిన సరిత కుమారి, సాయి కతీషా, సాయి కతీష్, అరుణ్‌కుమార్ సింగ్ తదితరులు ఉన్నారు. పెద్దారవీడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-గిద్దలూరు

పశ్చిమ ప్రకాశం ప్రజల చిరకాల వాంఛ "మార్కాపురం జిల్లా"ను ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట నిలబెట్టుకున్న మహనీయుడని గిద్దదలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం మార్కాపురం జిల్లాను ప్రకటించటంతో స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సీఎం చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నూతన జిల్లాగా మార్కాపురానికి ఏర్పాటు చేశారని అన్నారు. మార్కాపురం జిల్లా సాధనలో ప్రధాన భూమిక పోషించిన స్థానిక ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి పట్టణ టిడిపి నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు పందీటి రజినీబాబు, ప్రధాన కార్యదర్శి బొజ్జ రంగనాథ్, పట్టణ కౌన్సిలర్లు లొక్కు రమేష్, బూనబోయిన చంద్రశేఖర్, కో-ఆప్షన్ మెంబర్ దమ్మాల జనార్దన్, పట్టణ నాయకులు బిల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురంలో ప్రభుత్వ కళాశాలలు అవశ్యం

ఎస్ఎఫ్ఐ పట్టణ మహాసభలో డిమాండ్

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం జిల్లాగా ఏర్పడింది. త్వరలో జిల్లా కార్యాలయాలు ఏర్పాటు కానున్నాయి. జిల్లా పరిపాలన ఇక్కడి నుంచే కొనసాగనుంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన మార్కాపురం కేంద్రంగా ప్రభుత్వ ఆధీనంలో డిగ్రీ, జూనియర్ కళాశాలలు లేకపోవడం అన్యాయమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరాస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి డిగ్రీ, జూనియర్ కళాశాలలను ప్రభుత్వం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మార్కాపురం పట్టణ మహాసభ స్థానిక ఎన్‌జిఓ హోంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా బండి వీరస్వామి మాట్లాడారు. మహాసభలో తీసుకున్న కర్తవ్యాలు భవిష్యత్తు ఉద్యమాలు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడు డి సోమయ్య మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970 నుంచి అనేక పోరాటాలు చేసిందన్నారు. విద్యార్థులకు అండగా నిలిచిందన్నారు. విద్యార్థులు కూడా భవిష్యత్తు పోరాటాలు నిర్వహించాలని కోరారు. ఈ మహాసభల ద్వారా మార్కాపురం ప్రాంత విద్యార్థుల సమస్యలన్నీ తీరాలని ఆశిస్తున్నామని చెప్పారు.

ఎస్ఎఫ్ఐ పట్టణ నూతన కమిటీ

నూతన కమిటీ

మహాసభల సందర్భంగా నూతన కమిటీ ఏర్పడింది. అధ్యక్ష కార్యదర్శులుగా యద్దనపూడి జడేజా, పి అజయ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డికెఎం రఫీ, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పి రూబెన్ తదితరులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు పిహెచ్‌సిలో మెరుగైన వైద్య సేవలు

పుల్లలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఇన్‌సెట్‌లో) డాక్టర్ శ్రీనాథ్

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజా సేవలో తరిస్తోంది. ఎవరికి ఏ అనారోగ్య సమస్య వచ్చినా పిహెచ్‌సిని వినియోగించుకుంటున్నారు. గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆనాటి కమ్యూనిస్టు పార్టీ గ్రామ సర్పంచి కొలకలూరి వీరయ్య సాంథ్యంలో 1972లో పుల్లలచెరువు గ్రామంలోని ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశారు. మొదట పుల్లల చెరువు పోలీస్ స్టేషన్ ఎదురుగా ఆరోగ్య కేంద్రంగా నిర్మించారు. తరువాత ఎర్రగొండపాలెం వెళ్లే రహదారిలో కొన్ని లక్షల రూపాయలతో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించారు. ఇక్కడ రోగులకు తగిన పరీక్షలను నిర్వహిస్తూ అన్ని రకాల వైద్యసేవలను మండల ప్రజలకు అందిస్తున్నారు.

వైద్య సేవలు వినియోగించుకోవాలి: డాక్టర్ శ్రీనాథ్

ప్రజలందరూ మండల ఆరోగ్య కేంద్రానికి వచ్చి మీ అనారోగ్య సమస్య వివరిస్తే తగిన పరీక్షలు చేసి, మంచి మందులు ఇస్తామని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.

వైద్యులు బాగా చూస్తున్నారు

మాలాంటి వారికి గ్యాస్ ట్రబుల్, నొప్పులు, తలనొప్పి, కండరాల నొప్పి, షుగర్, బిపి తదితర రోగాలున్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వారానికి ఒకసారి వెళ్తాను, అక్కడ డాక్టరు, నర్సులు అన్ని పరీక్షలు నిర్వహించి, తగిన మందులు ఇచ్చి ఉదయం ఎలా వేసుకోవాలి, సాయంత్రం ఎలా అనే దానిపై క్షుణ్ణంగా అర్థమయ్యే రీతిలో చెప్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత పర్వాలేదు.

- గొడుగు ముసలయ్య, స్థానికుడు, పుల్లలచెరువు

మంచి మందులు ఇస్తున్నారు

నాకు బిపి, తల తిరగటం, ఒళ్లు నొప్పులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంచి మందులు ఇస్తున్నారు. ప్రైవేట్ మెడికల్ షాపులలో మందులు కొనలేక పిహెచ్‌సికి వెళుతున్నాను. అక్కడ అన్ని పరీక్షలు చేసి తగిన మందులు ఇస్తున్నారు.

- బడిపాటి కొండమ్మ, స్థానికులు, పుల్లలచెరువు

పది రోజులకు సరిపడా మందులిస్తున్నారు

నా వయసు 65 సంవత్సరాలు, ఒళ్ళు నొప్పులు, తలనొప్పి, కళ్లు తిరగటం వంటి సమస్యలున్నాయి. నేను పేదరాలిని కాబట్టి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వెళుతుంటాను. వారు పరీక్షలు చేసి పది రోజులకు సరిపడా మందులు ఇస్తారు. పిహెచ్‌సిలో చికిత్స వల్లనే నేను ఆరోగ్యంతో ప్రశాంతంగా ఉండగలుగుతున్నాను.

- బాణావత్ రుక్మిణి బాయి, పుల్లలచెరువు తండా

'అనేక సాహితీ వేదిక' సమావేశం

'ఉపనిషద్దర్శనం' పుస్తక పరిచయం

ప్రజాశక్తి-మార్కాపురం

'అనేక సాహితీ వేదిక' సమావేశం స్థానిక శ్రీవిద్య కోచింగ్ సెంటర్‌లో శుక్రవారం సాయంత్రం జరిగింది. డాక్టర్ జయంతి చక్రవర్తి రచించిన 'ఉపనిషద్దర్శనం' అనే పుస్తకాన్ని గణిత ఉపాధ్యాయులు ముద్దా వెంకటేశ్వర్లు పరిచయం చేశారు. సినీనటి భానుమతి ఆత్మకథ 'నాలో నేను' గురించి మంత్రి కృష్ణమోహన్ చక్కని ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో పదో వార్డులోని మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, చిన్నదోర్నాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు సర్వశ్రీ చక్కిలం శ్రీధర్, మంత్రి రవికుమార్, షేక్ రఫీ, మర్రిపూడి రామకష్ణ తరిగొప్పుల సుబ్బారావు, శ్యాంబాబు, రఘు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో

I.A.No. 451 / 2023
O.S.No. 261 / 2017

సురభి అన్నపూర్ణమ్మ
వగైరాలు – పిటిషనర్లు / వాదులు
Vs
సురభి పద్మనాభశాస్త్రి, (డైడ్)
వగైరాలు – ప్రతివాదులు

నోటీసు

ఆర్26. గొట్టిముక్కల అనురాధ @ సురభి అనురాధ, టీచర్, భర్త **సుబ్రమణ్యం,** జెడ్.పి.హైస్కూలు, డోర్నాల గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

మిమ్ములను దావా నెం.261/2017 నందు మీ తండ్రిగారికి వారసురాలుగా చేర్చు నిమిత్తం దాఖలు చేయబడిన పై నెంబరు పిటిషన్ నందు మీకు నోటీసు నిమిత్తం **తే03-12-2025**దినకు శ్రీయుత కోర్టు వారు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పైకోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: **03-12-2025**

కోర్టువారి ఉత్తర్వుల మేరకు

కందుకూరు **యం.మల్లికార్జునరావు**
29-11-2025 బి.కాం., బి.యల్.,
పిటిషనర్లు/వాదులు తరపు న్యాయవాది

CHANGE OF SUR NAME AND NAME.

I **AVULA SRILAXMI** (old name) w/o Srinivasarao **resident of D.No. 1-4-8,Ward-3, Bapatla, near Ramalayam Temple, VTC:Bapatla,District:Bapatla, AP, Pin code: 522101,** I have changed my name as **AVULA SRILAKSHMI**(New Name) W/o **Sreenivasarao** Hereafter my name is known as **AVULA SRILAKSHMI** (New Name) W/o **Sreenivasarao.**

పాస్పోర్టులు పోయినవి

బాపట్ల జిల్లా, వేటపాలెం మండలం, దేశాయిపేట గ్రామం, రామనగర్‌లో నివాసం ఉంటున్న మందారపు నాగేశ్వరరావు S/o శేషయ్య అను నేను ప్రభుత్వ సమస్థ అయిన ఏపి ఎలక్ట్రానిక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ లో పని చేసి రిటైర్డ్ అయ్యినాను. నేను ఉద్యోగం చేయుచున్న సమయంలో మేము విశాఖపట్నంలో ఉన్నాము. రిటైర్మెంట్ తరువాత నాస్వగ్రామం వేటపాలెం మండలం, దేశాయిపేట గ్రామం, రామనగర్ వచ్చి ఇక్కడే నివాసం ఉంటున్నాము. నేను విశాఖపట్నంలో ఉన్న సమయంలో నాఅవసర నిమిత్తం నేను నా భార్య ఇద్దరం ఇండియన్ పాస్పోర్ట్ తీసుకున్నాము. నా పాస్ పోర్ట్ నెంబర్:K2290686, అలాగే నా భార్య మందారపు సీత మహాలక్ష్మి యొక్క పాస్పోర్ట్ నెంబర్: L1618283. మేము విశాఖపట్నంలో ఉన్న అడ్రెస్: డి.నో.50-15-14/1, దుర్గాగణపతి టెంపుల్ వెనుక, సీతమ్మపేట, విశాఖపట్నం అర్బన్ అను అడ్రెస్ పై విశాఖపట్నం పాస్పోర్ట్ ఆఫీస్ నుండి ఇద్దరం పాస్పోర్ట్‌లు పొందినాము. నా పాస్పోర్ట్ ది.21-04-2023 తో, నా భార్య పాస్పోర్ట్ ది.06-05-2023తో ఎక్స్పైర్ అయ్యినావి. ప్రస్తుతం మరలా మా యొక్క పాస్పోర్ట్స్ రెన్యువల్ చేయుంచు నిమిత్తం ది. 07-11-2025 న చీరాల పట్టణం గడియారా స్తంభం వద్ద గెల నెట్ సెంటర్కి వచ్చినాను, నేను ప్రయాణించు క్రమములో నాది, నా భార్యాది ఇద్దరి పాస్పోర్ట్స్ ఎక్కడో పడిపోయినవి. నేను దారి మొత్తం వెతికినాను, కానీ మా పాస్పోర్ట్స్ కనిపించలేదు. కావున తమరు విచారించి మా పాస్పోర్ట్స్ మాకు లభించులాగా చర్యలు తీసుకొన గలరు అని ప్రార్ధన.

ఇట్లు
మందారపు నాగేశ్వరరావు
S/o శేషయ్య, దేశాయిపేట గ్రామం,
వేటపాలెం మండలం,బాపట్ల జిల్లా.
Cell: 9948909080

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S. No:146/2025

శాఖమూరి ధనలక్ష్మి .....వాది
వర్సెస్
కొణిదెల @ బొల్లాపల్లి అన్నపూర్ణ
మరియు ఇతరులు ... ప్రతివాదులు

To,
D1) కొణిదెల @ బొల్లాపల్లి అన్నపూర్ణ,
భర్త లేట్ కోటేశ్వరరావు, హిందూ,
వయసు 55సం, గృహిణి,
నివాసం: ముసలాయపల్లి గ్రామం,
వెలిగండ్ల పోస్ట్, కొనకనమిట్ల మండలం,
ప్రకాశం జిల్లా.
D2) అడుసుమల్లి శ్రావణి,
భర్త నాగేశ్వరరావు @ పెద నాగులు,
వయసు 35 సం.లు, హిందూ, గృహిణి,
నివాసం : వెలిగండ్ల గ్రామం, కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబరు వాది మీపై మరియు ఇతరులపై భాగ పంపిణీ కోరి పైవారి కోర్టులో దావాను దాఖలు చేయగా 1 మరియు 2 ప్రతివాదులైన మీకు పలుమార్లు దావా సమనులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు దావా సమనులు జారీ నిమిత్తం తేదీ :15-12-2025నకు వాయిదా కలదు. కావున సదరు తేదీన ఉదయం గం.10:30 ని.లకు పై వారి కోర్టులో మీరు గాని, మీ తరుపున న్యాయవాది గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనియడల మీపరోక్షమున తీర్మానించబడునని తెలుసుకొనవయును.

// శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు //

పొదిలి
తేది : 28-11-2025
వాయిదా తేదీ:15-12-2025 ఇట్లు
నన్నపనేని మాధవరావు & అలవల సురేష్ కుమార్,
వాది తరుపు న్యాయవాదులు
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9493244873, 7013089386.

నాయకులు సేవకుల్లా పనిచేయాలి : ఉగ్ర

ప్రజాశక్తి- కనిగిరి

నాయకులం అనే ఫీల్ వదిలి ప్రజలకు సేవకుల్లాగా పని చేస్తే ఆదరించి గెలిపిస్తారని, అధికారం కట్టబెడతారనిఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. 3.0 చాయ్ ప్రోగ్రాం ద్వారా సమస్యలు తెలుసుకునేందుకు శుక్రవారం తెల్లవారుజామున వార్డుల్లో పర్యటించారు.కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని శివనగర్ కాలనీలో పర్యటించారు. ప్రజల చెంతకు ప్రభుత్వ పథకాలు చేర్చడం, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కషి చేయడంలో కెఎస్ఎస్ సభ్యులు కీలక పాత్ర పోషించాలన్నారు. తాను పర్యటనకు వచ్చినప్పుడు అవార్డులలోని కెఎస్ఎస్ సభ్యులు, నాయకులు మాత్రమే పాల్గొని ప్రజల సమస్యలు తెలియపరిచేలా చూడాలన్నారు. కెఎస్ఎస్ సభ్యులు కొంతమంది పర్యటనలో పాల్గొనకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. అధికారం కష్టపడి తెచ్చుకున్నామని పనిచేయకపోతే మరల ఎలా ఆదరిస్తారని స్థానిక నాయకులను ప్రశ్నించారు. ఇకనుంచి ప్రతి వార్డులో పర్యటించేటప్పుడు కెఎస్ఎస్ సభ్యులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇతర వార్డుల నాయకులు రావద్దని సున్నితంగా సూచించారు. వార్డులలో సమస్యలను దాచి పెట్టాల్సిన అవసరం లేదన్నారు. గుర్తించి పరిష్కరించేందుకు కషి చేయాలని సూచించారు. పనిచేయని కెఎస్ఎస్ సభ్యులను తొలగించి కొత్తవారిని నియమించాలని వార్డు అధ్యక్షుడిని ఆదేశించారు. శానిటేషన్ కార్మికులు సక్రమంగా రావడం లేదని, సైడ్ కాలవలు, రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నామని, ఫ్లోరైడ్ నీటితో ఇబ్బంది పడుతున్నామని, నూతన పెన్షన్లు రాలేదని, విద్యుత్ స్తంభాల సమస్య ఉందని వార్డు ప్రజలు ఎమ్మెల్యే దష్టికి తీసుకువచ్చారు. వార్డులలో సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కషి చేయాలని మున్సిపల్ మరియు సచివాలయ అధికారులను ఆదేశించారు. బీసీ బాలికల వసతి గహం, గిరిజన గురుకుల పాఠశాల ను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీసీ బాలికల వసతి గృహానికి నూతన భవనం, మౌలిక వసతులు కల్పనకు మంజూరు చేయించేందుకు కఋషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కె. శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ రసూల్ , టౌన్ విద్యుత్ శాఖ ఎఈ పవన్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఫిరోజ్, యూత్ అధ్యక్షులు అచ్చాల రవి, వార్డు అధ్యక్షుడు పచ్చవ చంద్రశేఖర్, వార్డు కెఎస్ఎస్ సభ్యులు కనిగిరి మనోహర్రావు, ఉదయగిరి బాల చెన్నయ్య, ఆర్వి నారాయణ, ఈదర రవికుమార్, పాలూరి సత్యం, నారాయణ, ప్రసాద్, చింతలపూడి వాసుదేవరావు, టిడిపి నాయకులు తమ్మినేని వెంకట్ రెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, చింతలపూడి తిరుపాలు, బుల్ల బాల బాబు, రామ సుబ్బారెడ్డి, చీర్ల నాగార్జున యాదవ్, పెన్నా వెంకటేశ్వర్లు, బొగ్గరపు సద్గురు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

నిత్యావసరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి- కొత్తపట్నం : మొంథా తుపాను కారణంగా నష్టపోయిన మండల పరిధిలోని కె.పల్లపాలెం గ్రామానికి మత్స్యకారులకు గురువారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చేతుల మీదుగా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రభు ప్రకాష్, డిఎస్ఒ పద్మశ్రీ, ఎంపిడిఒ శ్రీకష్ణ, తహశీల్దారు శాంతి, మత్స్యశాఖ ఏడీ శ్రీనివాసరావు, ఒంగోలు ఎఎంసి చైర్మన్ సింగరాజు వెంకట్రావు, గ్రామ నాయకులు పిన్ని దేవప్రసాద్, జాలరాం, ఎంపిటిసి నరసింహారావు, ప్రకాష్, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

యువ నాయకత్వానికి ప్రోత్సాహం

ప్రజాశక్తి-కొండపి

ఎఐసిసి ఆదేశాల మేరకు సంస్థ గత నిర్మాణంలో భాగంగా సంఘటన్ శ్రీజాన్ అభియాన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. కాంగ్రెస్పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీపతి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎఐసిసి జిల్లా పరిశీలకులు నవీన్ జావిద్ పాల్గొన్నారు. పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి మేకల సతీష్ , పిసిసి డాక్టర్ సెల్ చైర్మన్ జాన్ బాబు , డిసిసి అధ్యక్షులు షేక్ సైదా తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం పంచాయతీరాజ్ అతిథి గృహం వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా నవీన్ జావిద్ మాట్లాడుతూ యువతకు పార్టీకి నిబద్ధత కలిగి యువ నాయకత్వాన్ని రాహుల్ గాంధీ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు రాజ్యాంగాన్ని కాపాడేదికాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. బిజెపికి తొత్తులుగా బాబు, జగన్ ,పవన్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్పార్టీ కొండపి నియోజక వర్గ ఇన్చార్జి శ్రీపతి ప్రకాశం, పిసిసి పరిశీలకులు రాణి మేకల సతీష్, జాన్ బాబు, ఎస్సిసెల్ జిల్లా చైర్మన్ మన్నం ప్రసన్నరాజు , కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి సుబ్బారెడ్డి ,యువజన కాంగ్రెస్ జిల్లా ఇన్చార్జి దాసరి రవి, మాజీ జడ్పిటిసి బొద్దు సతీష్ , రాష్ట్ర కాంగ్రెస్ అసాంఘిటత కార్యదర్శి సుధీర్ వర్మ , డిసిసి జనరల్ సెక్రెటరీ వెంకటేశ్వర్ రెడ్డి , డిసిసి ఉపాధ్యక్షులు వేణు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి : సిపిఎం

పజాశక్తి పామూరు

దూబగుంట వద్ద ట్రిపుల్ ఐటి కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసి తర్వాత పట్టించుకోకపోవడం దురదృష్టకరమని సిపిఎం మండల కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా పేర్కొన్నారు. పప్పుఎంకోబరావు మీటింగ్ హాలు కాలే శంకర్ అధ్యక్షతన సిపిఎం కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాదర్ బాషా మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో డిసెంబర్1న పామూరు నుంచి దూబగుంట వరకూ నిర్వహిస్తున్న పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు. పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే వెలిగొండ ప్రాజెక్ట్, దూబగుంట ట్రిపుల్ ఐటి కాలేజీ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. నిమ్జ్ను పూర్తి చేసి వలసలను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా విద్య పైన వ్యవసాయం పైన పట్టించుకునే నాధుడు లేడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ అమలు పరచడంలో పాలక పార్టీలు విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కె. మాల్యాద్రి, ఐద్వా నాయకులు సయ్యద్ షమీ, కె.ధనలక్ష్మి, సిహెచ్.వెంకటేశ్వర్లు, షేక్ కాశిం సాహెబ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న షేక్ ఖాదర్ బాషా

అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-వెలిగండ్ల

విశాఖపట్నంలో డిశంబర్ 31 నుంచి 2026 జనవరి 4 వరకూ నిర్వహిస్తున్న సిఐటియు 18వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాయళ్ల కోరారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు మండల కమిటీ సమావేశం ప్రజాసంఘాల కార్యాలయంలో ఎ.అలేఖ్య అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ సిఐటియు ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్లో అఖిలభారత మహాసభలు నిర్వహించడం రాష్ట్రానికే గర్వ కారణ మన్నారు. ఈ కార్యక్రమంలో బొప్పరాజు అనంతలక్ష్మి, ప్రభావతి, దేవరకొండ కాశమ్మ ,రాయల వెంకటసుబ్బమ్మ, కాకర్ల నాగేశ్వరి ,ఆర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాయళ్ల మాలకొండయ్య

మల్లెబోయిన కిశోర్ యాదవ్కు నివాళి

ప్రజాశక్తి-పామూరు: టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షుడు మల్లెబోయిన బ్రహ్మయ్య కుమారుడు కిశోర్ యాదవ్తో గుండెపోటుతో మృతిచెందారు. హైదరాబాదులోని వారి నివాసంలో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి పామూరు మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, టిడిపి నాయకులు కిశోర్ యాదవ్ మృతిచెందాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలో టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి పామూరు పట్టణ ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి, టిడిపి నాయకులు, పువ్వాడి వెంకటేశ్వర్లు, ఆవుల రమణమ్మ, బీసీసెల్ నాయకులు మల్లికార్జున ఉన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

అదుపు తప్పి ఆటో బోల్తా..

ప్రజాశక్తి -కొండపి

ఆటో అదుపు తప్పి బోల్తా కొట్టిన ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. ఈ ఘటన ఈ స్థానిక పిహెచ్సి సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది.అందిన వివరాల ప్రకారం.. పెరిదేపి గ్రామానికి చెందిన ఆరుగురు అయ్యప్ప భక్తులు పెద్దకండ్లగుంట గ్రామంలో భజన వెళ్తున్నారు. కుక్కలు అడ్డు రావడంతో డ్రైవర్ ఆకస్మిక బ్రేక్ వేయడంతో ఆటో బోల్తా పడింది. దీంతో ఆటోఉన్న వెంకటరావు, మరికొందరికి గాయాలయ్యాయి.

అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - కొత్తపట్నం

మండల సమాఖ్య సభ్యుల ఆధ్వర్యంలో నయా చేతన్ 4.0 కార్యక్రమంలో భాగంగా మహిళా చట్టాలపై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం బలగాని ప్రసాద్ మాట్లాడుతూ ఆర్థిక సాధికారత, లింగ వివక్షత, లింగాదారిత హింస, లైంగిక వేధింపులు , ప్రతి వ్యక్తి కి సమాన అవకాశాలు ఇచ్చే ఉపాధి మార్గాలు, ఆర్థికాభివద్ధికి ఉన్న ఆటంకాలు అధిగమించడం, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు , బ్యాంకింగ్ సేవలు, మార్కెటింగ్ సౌకర్యాలు, లింగ వివక్ష పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిసిలు రామారావు ,సుధాకర్ ,ఝాన్సీ, శ్రీనిధి మేనేజర్ శ్రీనివాసరావు, ఎస్హెచ్జి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి - కనిగిరి

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ చేశారు. మొత్తం 43 మంది లబ్దిదారులకు రూ. 23,64,276 విలువైన చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి పట్టణ టిడిపి అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, యూత్ అధ్యక్షుడు అచ్చాల రవి, నాయకులు నజీముద్దీన్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ పెయింటింగ్ పోటీలు

ప్రజాశక్తి-దర్శి

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సిసిఇ ఆదేశాల మేరకు దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు విద్యార్థులకు వాటర్ పెయింటింగ్ మరియు రంగోలి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను కోఆర్డినేటర్ వి.సుజాత, సభ్యులు డాక్టర్ ఎస్.వి.రమణ మరియు వైవి.బాబు ప్రారంభించారు. విజేతలను ఇన్చార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.ప్రభుదాస్ అభినందించారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-తాళ్ళూరు

మండల పరిధిలోని బొద్దికూరపాడు రైతు భరోసా కేంద్రంలో ఒంగోలుకు చెందిన జిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పూజిత, అసిస్టెంట్ డాక్టర్ నరసింహారావు కంటి సమస్యలు, శుక్లాలు, పొరలు వారిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. శుక్లాలు, శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి జిమ్స్ హాస్పిటల్లో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు డాక్టర్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదిమూలపు సురేష్కు పరామర్శ

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఇటీవల ఆపరేషన్ చేయించుకొని హైదరాబాద్లో విశ్రాంతి తీసుకుంటున్న మాజీ మంత్రి, వైసిపి పిఎసి సభ్యులు, కొండపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ను వైసిపి నాయకులు శుక్రవారం పరామర్శించారు. సురేష్ను పరామర్శించిన వారిలో వైసిపి మైనార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సుల్తాన్బాషా, శింగరాయకొండ మండల జనరల్ సెక్రెటరీ అబీద్ అలీ ఉన్నారు.

5న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

విఆర్ఎల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జందగీ సాహెబ్

ప్రజాశక్తి - పంగులూరు

విఆర్ఎల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 5న కలెక్టరేట్ల ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని విఆర్ఎల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కె జందగీ సాహెబ్ కోరారు. స్థానిక రోటరీ భవన్లో జరిగిన విఆర్ఎల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలక ప్రభుత్వాలు విఆర్ఎలను మోసం చేస్తూనే ఉన్నాయని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో విఆర్ఎలకు అన్యాయం జరిగిందని అన్నారు. జగన్ అధికారం చేపట్టక ముందు తాను గెలిచి అధికారానికి వస్తే విఆర్ఎలకు రూ.15 వేలు జీతం పెంచుతానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తరువాత విఆర్ఎలను పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటి కూటమి ప్రభుత్వం కూడా విఆర్ఎలను మోసం చేస్తూనే ఉందని చెప్పారు. జాబ్ క్యాలెండర్లో ప్రకటిస్తే ప్రస్తుతం విఆర్ఎలుగా పనిచేస్తున్న తమకెవరికీ ఈ ఉద్యోగాలు రావని అన్నారు. తరతరాలుగా విఆర్ఎలుగా చేస్తున్న తమకు నోటిఫికేషన్ ద్వారా కాకుండా పదోన్నతులు ఇవ్వాలని కోరారు. కేరళలో విఆర్ఎలకు పదోన్నతులు ఇచ్చి, పే స్కేల్ ఇస్తుంటే ఇక్కడ మాత్రం కనీస సౌకర్యాలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. విఆర్ఎలకు జరిగే అన్యాయాలపై సిఐటియు ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తూనే ఉందని అన్నారు. విఆర్ఎలకు అర్హతను బట్టి పదోన్నతులు ఇవ్వాలని కోరారు. విఆర్ఎలకు ఇచ్చే జీతాలు పెంచాలని, నామినీలకు వెంటనే పోస్టులు ఇవ్వాలని అన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే ధర్నా విజయవంతం చేయాలని కోరారు. విఆర్ఎల సమస్యలు పరిష్కరించకపోతే స్థానిక ఎన్నికల సమయంలో తాము సమ్మె చేయటానికైనా వెనకాడమని హెచ్చరించారు. కార్యక్రమంలో విఆర్ఎల సంఘం జిల్లా నాయకురాలు పి జ్యోతి, మండల గౌరవ అధ్యక్షులు నరసింహారావు, అధ్యక్షుడు ధనరాజుపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి కనపర్తి స్వాములు, అధ్యక్షుడు కవల వీరయ్య పాల్గొన్నారు.

అద్దంకి : స్థానిక సుందరయ్య భవనం సిఐటియు కార్యాలయంలో విఆర్ఎల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని విఆర్ఎల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ కోరారు. ప్రకాశం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, సిఐటియు కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. డిసెంబర్ 5న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ ఆఫీసుల వద్ద జరిగే ధర్నాలో విఆర్ఎలు పాల్గొనాలని కోరారు. సమావేశంలో అధ్యక్షులు నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు కనపర్తి స్వాములు, రుద్ర శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు మర్రిపూడి నరసింహరావు పాల్గొన్నారు.

అద్దంకిలో మాట్లాడుతున్న భందగీ సాహెబ్

మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

బిటి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - అద్దంకి

కొరిశపాడు మండలం పిచ్చికలగుడిపాడులో బీటి రోడ్డు నిర్మాణానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సాహితీ కౌముది అధ్యక్షులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, గౌరవాధ్యక్షులు వారణాసి రఘురామశర్మ, కోశాధికారి, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ఛైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు తదితరులు కలిసి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అద్దంకి అభ్యున్నతి దిశగా ప్రజాభిప్రాయం నెరవేర్చడంలో ప్రముఖ పాత్ర పోషించిన తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. తన పాదయాత్ర సందర్భంగా స్థానికులకు ఇచ్చిన హామీ నెరవేర్చే దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ధన్యవాదాలు తెలిపారు. అద్దంకి అభివృద్ధి పట్ల మంత్రి చూపుతున్న సేవాభావాన్ని అభినందించారు.

వీల్‌చైర్స్ బహూకరణ

ప్రజాశక్తి - ఇంకొల్లు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వీల్ చైర్స్ పంపిణీ చేశారు. ఇంకొల్లుకు చెందిన రామిశెట్టి శ్రీనివాసరావు, మార్పు విజయకుమారి, పటాన్ షబ్బీర్, కలవకూరు తులసి, ఎడ్లూరి మనోజ్‌కు రోటరీ ప్రతినిధులు అందజేశారు. రోటరీ ఫౌండేషన్ సగం, జెట్టి స్వామి సగం ఖర్చుతో ఐదు చక్రాల చైర్స్ అందజేసినట్లు రోటరీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బలగం కోటేశ్వరరావు, కార్యదర్శి అలవల రాఘవరెడ్డి, ట్రెజరర్ గోరట్ల నాగేశ్వర రావు, పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రీ స్కూల్ కిట్స్ పంపిణీ

ప్రజాశక్తి - యద్దనపూడి

యద్దనపూడి గ్రామాంలోని ఎస్‌సి కాలనీ అంగన్‌వాడీ సెంటర్ నందు యద్దనపూడి, గన్నవరం సెక్టార్లకు శుక్రవారం మీటింగు నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు తమ పరిధిలోని అర్హులైన చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు సక్రమంగా పౌష్టికాహారం అంధిచాలని చెప్పారు. సమావేశంలో నెలవారి నివేదికలతో పాటు అంగన్వాడి సెంటర్ నిర్వహించుటలో సూచనలు చేశారు. ప్రభుత్వం ద్వారా అందించిన ప్రీస్కూల్ కిట్‌లను సర్పంచ్ వలేరు రేణుక బాల కోటేశ్వరరావు అంగన్‌వాడీ కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యద్దనపూడి, గన్నవరం క్లస్టర్ల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ సాంబశివరావు

వివక్ష నిర్మూలించాలి

ప్రజాశక్తి - చీరాల

హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులపై వివక్షత నిర్మూలించడం సమాజిక బాధ్యతని మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక మహిళా మండలిలో జిల్లా స్థాయి అవగాహన శిక్షణ నిర్వహించారు. సమీకృష్ణత ఆహ్వానం ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ అధ్యక్షతన మహిళా పోలీసులకు అవగాహన కల్పించారు. రూరల్ సీఐ పి శేషగిరి రావు, దిశా క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ కిరణ్ కుమార్, చీరాల మహిళా మండలి టీఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్ శ్రీనివాసరెడ్డి, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ మాట్లాడారు. కార్యక్రమంలో మహిళా మండలి ప్రోగ్రాం మేనేజర్ కె వెంకట్రావు, ఏఎన్ఎం సీయోని కుమారి, ఔట్రిచ్ వర్కర్లు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి పూలే

పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

అణగారిన వర్గాల ఎదుగుదలకు చదువు సరైన ఆయుధమని భావించి పాఠశాలలు నెలకొల్పటంతో పాటు స్త్రీ విద్యను ప్రోత్సహించి బాల్య వివాహాలు వ్యతిరేకించి బడుగుల ఆశాజ్యోతిగా నిలచి సేవలు అందించారని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. పూలే 135వ వర్ధంతి సందర్భంగా స్థానిక గడియారం స్థంభం సెంటర్లోని పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి స్ఫూర్తితోనే ప్రస్తుతం మహిళలు ఉన్నత విద్యావంతులై అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ ఛైర్మన్ మించాలా సాంబశివరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, మాజీ జెడ్‌పిటిసి గుదంటి చంద్రమౌళి పాల్గొన్నారు.

అద్దంకి : మహాత్మా జ్యోతి రావ్ పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి విద్యార్థి ఎదగాలని, వైకల్యాన్ని జయించి ముందుకు సాగాలని చైతన్య బధిరుల పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాజీ ఐఎఎస్ జిఎస్ఆర్‌కెఆర్ విజయ్ కుమార్ అన్నారు. స్థానిక చైతన్య బధిరుల పాఠశాల్లో నిర్వహించిన పూలే వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడారు. సభకు లెక్చరర్ జ్యోతి రమేష్ అధ్యక్షత వహించారు. పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతం విద్యార్థులకు పండ్లు, స్టేషనరీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పూనూరి ఆరోగ్యం, ప్రిన్సిపాల్ సురేంద్ర, ఎల్పీపీ కన్వీనర్ దమ్ము కేశవులు. వెంకటేష్, శోభన్, జై భీమ్ చంటి, మంచు హనుమంత్‌రావు, రామ్ బాబు, రాజ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఎపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ అధ్యక్షతన జరిగిన సహాలో తహాశీల్దారు మేకా శ్రీనివాసరావు మాట్లాడారు. ఎంపిడిఒ సాతులూరి వెంకటరమణ మాట్లాడారు. ఎఒ బ్రహ్మానందరెడ్డి, డిప్యూటీ ఎంపిడిఒ విజయబాబు, డిప్యూటీ తహాశీల్దారు అనగాని శాంతలక్ష్మి, ఎఒ జలజ, ఎంఆర్ఐ మంద్రు జక్రయ్య, సీనియర్ అసిస్టెంట్ ప్రసన్న, సిసిలు రజనికుమారి, నరేంద్ర, అకౌంటెంట్ శిరీష, జెఎ శ్రీనివాసరావు, ఎలిచర్ల యస్వంత్ పాల్గొన్నారు.

భట్టిప్రోలులో పూలేకు నివాళులర్పిస్తున్న దృశ్యం

విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

ఆంగ్ల నిఘంటువులు బహూకరణ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని నూజిల్లపల్లిలోని యుపి పాఠశాల్లోని 6వ తరగతి విద్యార్థులకు తాటి ఇందిరా మెమోరియల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆంగ్ల నిఘంటువులు శుక్రవారం పంపిణీ చేశారు. టైమ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూనాటి రవీంద్రబాబు ఆయన సతీమణి తాటి సరోజిని పాఠశాల్లో 6వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. పూనాటి బసవయ్య, మోపర్తి వెంకటశేషు, రామినేని శివరంజని, గద్దె అపర్ణ, హెచ్ఎం జె వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు కెమా వీరాంజనేయులు, వేల్పుల ఏడుకొండలు, బత్తుల లావణ్య అభినందనలు తెలిపారు.

పర్చూరు : మండలంలోని నాగులపాలెం బదిరుల పాఠశాల విద్యార్థులకు రెవెన్యూ కార్యాలయం సిబ్బంది శుక్రవారం పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థులకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహాశీల్దారు బ్రహ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎలక్షన్ డిటీ మాధవిలత, విఆర్ఒలు, ప్రిన్సిపాల్ కె ఆంజనేయులు పాల్గొన్నారు.

బిటి రోడ్డకుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

ప్రజాశక్తి - చీరాల

వాడరేవు, రామాపురం సముద్రతీరంలో రహదారి, బ్రిడ్జి తుఫాను ప్రభావంతో కోతకు గురికావటంతో ఆ ప్రాంతం మత్స్యకారులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పున నిర్మాణం చేసేందుకు ఎమ్మెల్యే కొండయ్య పనులు ప్రారంభించారు. మొంథా తుఫాన్ ప్రభావంతో తీర ప్రాంతంలో రోడ్డు, బ్రిడ్జిలు కోతకు గురై తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. తుఫాను ప్రభావంతో సముద్ర తీరప్రాంతంలో వాడరేవు నుండి పొట్టి సుబ్బయ్య పాలెం వరకు రోడ్డు, బ్రిడ్జులు ధ్వంసం కావటంతో మత్స్యకారులు, పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర నిధులు రూ.40 లక్షలతో మరమ్మతు పనులు ప్రారంభించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - మేదరమెట్ల

మండలంలోని పి గుడిపాడులో మంత్రి గొట్టిపాటి రవికుమార్ రూ.1.77 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. హైవే నుండి గుడిపాడు వరకు రూ.80లక్షలు, హైవే నుండి అలవలపాడు వరకు రూ.60లక్షలు, హైవే నుండి కుర్రవానిపాలెం వరకు రూ.17లక్షలతో తారు రోడ్లు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. గుడిపాడులో రూ.20లక్షలతో అంతర్గత సిమెంటు రోడ్లకు శ్రీకారం చుట్టారు. అనంతరం 48 మంది లబ్ధిదారులకు రూ.35 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అద్దంకి ఎఎంసి చైర్మన్ వరగాని పద్మావతి, టిడిపి అధ్యక్షులు సింబోతుల సత్యనారాయణ, కొట్టే రవింద్ర, తహాశీల్దారు జివి సుబ్బారెడ్డి, పిఆర్ ఎఈ పి ప్రసాద్ పాల్గొన్నారు.

రేపల్లె : ప్రజా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నమని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించి తక్షణమే పరిష్కారం అయ్యే సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి అధికారులతో పక్షనులో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. అర్జీలు స్వీకరించడమే కాకుండా ఆ సమస్యలు వారం రోజుల్లోపు పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యులు జివి నాగేశ్వర రావు, కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ దున్న జయప్రద పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

స్కూల్ అసిస్టెంట్ సస్పెన్షన్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నాగులుప్పలపాడు మండలం హెచ్.నిడమానూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసే బక్కమంతుల వినయ్ బాలికలతో అసభ్యకరంగా ప్రవర్తించిన ఆరోపణలపై ఆయనను సస్పెండ్ చేస్తూ డిఇఒ ఎ.కిరణ్‌కుమార్ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. బక్కమంతుల వినయ్‌పై వచ్చిన ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ పి రాజాబాబు విచారణ చేపట్టగా ఆరోపణలు రుజువు కావడంతో చర్యలు చేపట్టినట్లు డిఇఒ తెలిపారు.

ఉచిత శిక్షణ గడువు పొడిగింపు..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సివిల్ సర్వీసెస్ పరీక్షల ఉచిత శిక్షణకు ప్రకాశం జిల్లాకు చెందిన అర్హులైన బిసి, ఎస్సీ, మరియు ఎస్టీ అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎపి బిసి స్టడీ సర్కిల్ సంచాలకులు ఎస్ నిర్మలా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్ సర్వీసెస్ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకొనుటకు డిసెంబర్ 3 వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు డిసెంబర్ 7న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. స్క్రీనింగ్ టెస్ట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు డిసెంబర్-14వ తేది నుండి ఉచిత శిక్షణ తరగతులు ఎ.పి. బి.సి. స్టడీ సర్కిల్, గొల్లపూడి, విజయవాడ నందు జరుగుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ పదవ తరగతి మార్కుల నకలు, ఇంటర్ మార్కుల నకలు, డిగ్రీ మార్కుల నకలు, స్టడీ సర్టిఫికేట్ నకల్లు, కులదవీకరణ పత్రం నకలు, ఆదాయ దవీకరణ పత్రం నకలు (తల్లిదండ్రుల వార్షికాదాయం లక్ష లోపు మాత్రమే). ఆధార్ నకలు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో డిసెంబర్ 3వ తేదీ లోపల దరఖాస్తులను జిల్లా కలెక్టరు వారి కార్యాలయం ఎదురుగా ఉన్న గవర్నమెంట్ ఆఫీస్ కాంప్లెక్స్ లో ఉన్న ఎపి బిసిస్టడీ సర్కిల్, ఒంగోలు నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డి3 పరిధిలో శనివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కర్నూలురోడ్డు, శ్రీనగర్ కాలనీ, భారత్ పెట్రోల్ బంక్, మారుతీనగర్, ఆక్సీలియం స్కూల్, ఎస్‌బిఐ తదితర ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని టౌన్ విద్యుత్ డి.ఇ.ఇ. కె.వి.పి. రంగారావు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం రిజిస్ట్రార్ హరిబాబు, ప్రొఫెసర్ రాజమోహన్, సి.ఈ. సోమశేఖర్ తదితరులు మాట్లాడారు. పూలే సమతావాదం, సత్యశోధక సమాజం, అణగారిన వర్గాలకు విద్య అందించే దిశగా చేసిన కృషి ప్రస్తుత భారతదేశానికి ఆదర్శమని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాసంఘాల డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

విద్యార్థినుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన బి.నిడమానూరు (నాగులుప్పలపాడు మండలం) జెడ్పీ హైస్కూల్ ప్రభుత్వ బాలికల కళాశాలలో తెలుగు ఉపాధ్యాయుడు బక్కమంతుల వినయ్ కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా ప్రకాశం జిల్లా కమిటీల తరఫున డిమాండ్ చేశాయి. ఈ మేరకు శుక్రవారం నాడు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరబాబు, ఐద్వా జిల్లా కార్యదర్శి కె రమాదేవి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. విద్యా ప్రాంగణాల్లో ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడం అత్యంత దుర్మార్గమని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటన వెలుగులోకి రావడంతో ఆ బాలిక తల్లిదండ్రులు, బంధువులు పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయుడిపై దాడి చేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని సంఘాలు గుర్తుకు తెచ్చాయి. గతంలో ఆయన పనిచేసిన పాఠశాలల్లో కూడా విద్యార్థినులపై అనుచిత ప్రవర్తనకు పాల్పడ్డాడని ఆరోపణలు ఉన్నాయని నాయకులు విమర్శించారు. విద్యను బోధించాల్సిన గురువులు ఇటువంటి అకృత్యాలకు పాల్పడటం విద్యా వ్యవస్థకు మాయని మచ్చ అని వారు వ్యాఖ్యానించారు. అయితే ఉపాధ్యాయునిపై దాడి పరిష్కారం కాదని చట్టపరమైన చర్యలే సరైన మార్గమని పేర్కొన్నారు. కేసు పక్కదోవ పడితే తాము ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

నూరుశాతం ఫలితాలు సాధించాలి..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లాలోని కేజీబీవీలన్నీ నూరు శాతం ఫలితాలు సాధించాలని లక్ష్యంగా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనిల్‌కుమార్ దాసరి పాఠశాలల ప్రిన్సిపాల్స్ కు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. శుక్రవారం ఒంగోలులోని తన ఛాంబర్‌లో జిల్లాలోని 28 కేజీబీవీ ప్రిన్సిపాల్స్‌తో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ "గత ఏడాది కేజీబీవీలు మంచి ఫలితాలు సాధించాయన్నారు. ఆ అనుభవాన్ని మరింత బలోపేతం చేసి, వచ్చే మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి అని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లాలోని కెజిబివి ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

ప్రభుత్వ అరాచకాలను ఎండగడతాం..

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ అరాచకాలను ఎండగతామని వైసీపీ ముఖ్య కార్యదర్శి ప్రకాశం జిల్లా పరిశీలకులు నదీమ్ జావేద్ తెలిపారు. స్థానిక డిసిసి కార్యాలయంలో శుక్రవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పరిపాలన చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. సమావేశంలో ఏపిసిసి కార్యదర్శి ఏపి ఇన్‌చార్జి గణేష్ యాదవ్ మాట్లాడారు. సమావేశంలో సమన్వయకర్తలు రాచకొండ జాన్‌బాబు, సతీష్ పాల్గొన్నారు.

పూలే చూపిన బాట అనుసరణీయం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సమాజంలో సమానత్వం, విద్యావకాశాలు, మహిళల సాధికారతపై పూలే చూపించిన బాట ఇప్పటికీ ప్రస్తుత రాజకీయాలకు మార్గదర్శకమని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు పూలే సేవలను స్మరించుకున్నారు. పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు బొట్ల సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, చుండూరి రవిబాబు, కసుకుర్తి ఆదెన్న, కెవి రమణారెడ్డి, బొట్ల రామారావు పాల్గొన్నారు.

పూలేకు నివాళులర్పిస్తున్న నాయకులు

ఎంసిహెచ్..సేవలు భేష్..!

- గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన వైద్యసేవలు
- అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు
- సుదూర ప్రాంతాల నుంచి కాన్పుల కోసం వస్తున్న మహిళలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలోని మాతా శిశు వైద్యశాలలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయి. ఇటీవల ఎన్టీఆర్ వైద్యసేవ కార్యక్రమంలో వైద్యసేవలు నిలిచిపోయిన తర్వాత నుంచి ఎంసిహెచ్‌కు వచ్చే పేషెంట్ల సంఖ్య బాగా పెరిగింది. గర్భిణుల ప్రసవాలకు ఓ అత్యాధునిక ఆపరేషన్ థియేటర్ ఉండగా, మరో ఆపరేషన్ థియేటర్ సిద్ధమవుతోంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు వైద్యులు అందుబాటులో ఉంటూ.. వైద్యసేవలను అందిస్తున్నారు. ఎంసిహెచ్‌లో అందుతున్న మెరుగైన వైద్యసేవలపై గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాతా, శిశు వైద్యశాలలో అందుతున్న వైద్యసేవలపై ప్రత్యేక కథనం..

ఎంసిహెచ్‌లో 50 పడకలు అందుబాటులో ఉన్నాయి. మాతాశిశు వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఈ.వెంకట రావు ఆధ్వర్యంలో ఎనిమిది మంది గైనకాలజిస్టులు, ఐదుగురు చిన్న పిల్లల వైద్య నిపుణులు ప్రజలకు వైద్యసేవలు అందించటంలో ముందు వరుసలో ఉన్నారు. గర్భిణులు రోజుకి 60-70 మంది, బాలింతలు 40-50 మంది ఓపీ కోసం వస్తున్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచారు. ఒంగోలు సెంట్రల్ డ్రగ్ స్టోర్(సిడిసి) నుంచి మందులను సరఫరా చేస్తున్నారు. గర్భిణీలు సీమంతాలు చేసుకోవటానికి ఎంసిహెచ్ ఆవరణలో ఓ వేదిక ఉండటం గమనార్హం.

అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు

మాతాశిశు వైద్యశాలలో గర్భిణులు, బాలింతలకు పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్‌లు, ఓ అత్యాధునిక ఆపరేషన్ థియేటర్ ఉండగా, మరో ఆపరేషన్ థియేటర్ త్వరలో అందుబాటులోకి రానుంది. మాతా శిశు వైద్యశాలకు మద్దిపాడు, అమ్మనబ్రోలు, ఇనమన మెళ్ళూరు, పోతవరం, నాగులుప్పలపాడు, సంతనూతలపాడు, చీమకుర్తి, పొదిలి, మార్కాపురం, కందుకూరు, ఉలవపాడు, మార్టూరు తదితర ప్రాంతాల కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ నుంచి గర్భిణీలు, బాలింతలు వైద్యం కోసం వస్తున్నారు. గర్భిణులకు సంస్థాగత కాన్పులు నిర్వహించటంపై గైనకాలజిస్టులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. కాన్పు అయిన తరువాత బాలింతలు, శిశువులను రెండు తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాల ద్వారా వారి ఇళ్లకు పంపుతున్నారు. తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు మాతా శిశు వైద్యశాలలో 24 గంటలూ అందుబాటులో ఉంటున్నాయి.

ఎంసిహెచ్‌లో పేషెంట్ల సంఖ్య

నెల	ఓపి	ఐపి	ప్రసవాలు
ఏప్రిల్	1690	228	78
మే	2014	285	96
జూన్	2248	319	101
జులై	2056	299	96
ఆగస్టు	2319	367	122
సెప్టెంబర్	2904	435	113
అక్టోబర్	2598	453	145
నవంబర్	2919	504	151

(26 వరకు)

చిన్నారులకు మెరుగైన వైద్యసేవలు

డాక్టర్ సంధ్య, హెచ్‌ఒడి, చిన్న పిల్లల వైద్య విభాగం, ఎంసిహెచ్

చిన్న పిల్లలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం. ఎంసిహెచ్‌లో ఎస్ఎన్‌సియు సేవలు అందుబాటులో ఉన్నాయి. నెలలు నిండని పిల్లల కోసం 10 ఇంక్యుబేటర్ బెడ్స్ సిద్ధంగా ఉన్నాయి. చిన్నారులకు అవసరమైన వైద్యసేవలు అందించేందుకు ఐదుగురు చిన్న పిల్లల వైద్యనిపుణులు ఉన్నారు. అవసరమైన మందులతో ఎక్స్‌రే, రక్తపరీక్షలు.. హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయి.

హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ

డాక్టర్ ఎన్‌కె హసీనా, గైనకాలజిస్ట్, ఎంసిహెచ్

హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. వీరు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నాం. రక్తహీనతతో వచ్చే గర్భిణులకు ఐరన్ మాత్రలతో పాటు ఎఫ్‌సిఎం ఇంజెక్షన్లు ఇస్తున్నాం. మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచిస్తున్నాం. గర్భిణీలలో వైట్ డిశ్చార్జ్, కడుపులో నొప్పితో వచ్చే వారికి వైద్యసేవలు అందిస్తున్నాం. సంస్థాగత కాన్పులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.

త్వరలో మరో ఆపరేషన్ థియేటర్

డాక్టర్ ఈ.వెంకటరావు, ఎంసిహెచ్ సూపరింటెండెంట్

జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం. పిహెచ్‌సి వైద్యులు సిఫారసు చేసిన హైరిస్క్ గర్భిణుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాం. మరో ఆపరేషన్ థియేటర్ త్వరలో అందుబాటులోకి తీసుకొస్తున్నాం. రోగులు, సహాయకులకు ఆర్ఓ ప్లాంట్ నుంచి సురక్షితమైన మంచినీరు అందిస్తున్నాం. కలెక్టర్, డిసిహెచ్ఎస్ సహకారంతో రానున్న కాలంలో జిల్లా ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్యసేవలు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేశాం.

శృతిని అభినందిస్తున్న తల్లి తండ్రులు

నీట్ పీజీలో సత్తా చాటిన యువతి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నీట్ పీజీలో మండలంలోని ద్రోణాదుల పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న ఐలవరపు హనుమంతరావు, హిమబిందు, మధులత దంపతుల కుమార్తె శృతి అల్ ఇండియా 3వేల ర్యాంక్, రాష్ట్ర స్థాయిలో 140వ ర్యాంక్ సాధించి హైద్రాబాద్ ఉస్మానియా మెడికల్ కాలేజిలో పిజి సీట్ సాధించింది. 1 నుండి 10వ తరగతి వరకు మార్టూరు రాయల్ విద్యా సంస్థల్లో, గుంటురు చైతన్య కాలేజిలో ఇంటర్, గుంటూరు ప్రభుత్వ మెడికల్ కాలేజిలో ఎంబిబిఎస్ విద్య అభ్యసించినట్లు తెలిపారు. శృతి అల్ ఇండియా నీట్ పిజిలో ఉత్తమ రాంక్ సాధించడం పట్ల రాయల్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పేరం రవీంద్రబాబు, ఇంచార్జ్ కుడారి మధు బాబు అభినందించారు. శృతి స్వగ్రామమైన యద్దనపూడి మండలం పూనూరులో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

రైతును రాజుగా చేసేందుకు కార్యాచరణ

ప్రజాశక్తి - వేమూరు

మండలంలోని వేమూరు రైతు సేవ కేంద్రాల పరిధిలోని రైతులను శాసన సభ్యులు నక్కా ఆనందబాబు శుక్రవారం పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో రానున్న ఐదేళ్లలో రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వం నుంచి మద్దతు, పాడి రైతులకు అండ, సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా రైతులకు మేలు చేకూర్చే విధంగా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇంటింటికి తిరిగి రైతులకు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎఒ గల్లా ప్రేమ సాగర్, వ్యవసాయ సిబ్బంది, విఎఎస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కొండారెడ్డి లక్ష్మణరెడ్డి

క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండల కేంద్రమైన సంతమాగులూరులో గత 36ఏళ్ళుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ మండలంలో ప్రముఖ ప్రైవేటు విద్యా సంస్థగా నిలిచిన బాలాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లోని విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలు వెలికితీయడంపై ఆ సంస్థ అధినేత కొండారెడ్డి లక్ష్మారెడ్డి దృష్టి సారించారు. శారీరక దారుఢ్యాన్ని పెంచడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్ కలిగిన స్పోర్ట్స్ లో విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. నంద్యాలలో రాష్ట్రస్థాయి 8వ స్థాయి చాంపియన్ షిప్ 2025' పోటీల్లో అండర్ 11, 14 విభాగాల్లో 27, 30, 33 కేజీల్లోపు బరువు గల క్రీడాకారుల విభాగంలో నలుగురు విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. రాష్ట్ర స్పోర్ట్స్‌లో మెడల్స్ సాధించిన విద్యార్థులకు అభినందనల వెల్లువ కొనసాగుతుంది. న్యాయవాది బాలాజీ హైస్కూల్ ఆవరణలో క్రీడాకారులు, కోచ్ అఖిల్‌ను డిఆర్ ఆకాష్ జూనియర్, కొండారెడ్డి లక్ష్మారెడ్డి, డైరెక్టర్ ఎస్‌కె కరీమున్, ప్రిన్సిపాల్ రామాంజనేయులు, బోదనేతర సిబ్బంది తెలిపారు.

బొల్లాపల్లి టోల్‌ప్లాజా వద్ద అడ్డంకులు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మార్టూరు సమీపంలోని బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద రైతు వారీ వాహనాలు, ఆటోలు, ద్వి చక్రవాహనాలు వెళ్ళడానికి అడ్డగోలుగా అడ్డంకులు ఏర్పాటు చేయడంతో తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నట్లు స్థానిక రైతులు వాపోతున్నారు. జిల్లాలో అత్యధిక రేట్లు వసూలు చేసే టోల్ ప్లాజాగా పేరు గాంచిన బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద అధికారికంగా ఉన్న లైన్లు కాకుండా కొత్తగా ఏర్పాటు చేసిన రెండు లైన్ల వలన స్థానిక రైతువారి ట్రాక్టర్లు, ఆటోలు ద్వి చక్రవాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు శుక్రవారం మీడియా ముందు వాపోయారు. గతంలో టోల్ ప్లాజాకు ఇరువైపులా విశాలమైన రహదారి ఏర్పాటు చేసిన ప్లాజా అధికారులు గత కొద్దీ రోజుల నుండి అనధికారికంగా మరో గేట్ ఏర్పాటు చేయడంతో అత్యవసరంగా వెళ్లే 108, ఇతర ప్రైవేట్ అంబులెన్స్‌లు రోడ్డుపై అడ్డంకులు ఉంచటంతో అక్కడున్న సెక్యూరిటీ గార్డులు వచ్చి తీసేదాకా ఎదురు చుసే పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రమాదాల్లో గాయపడిన వారిని వైద్యశాలకు

రోడ్డుకు అడ్డంగా పెట్టిన అడ్డంకుల దృశ్యం

తరలించే సమయంలో వాహనాలు ఎక్కువసేపు ఆగే పరిస్థితి ఏర్పడింది. దీంతో అత్యవసర పరిస్థితుల్లో రోగులను తరలించేందుకు టోల్ ప్లాజా వద్ద ఎక్కువ సమయం తీసుకోవడం రోగులకు సకాలంలో చికిత్స అందక ఇబ్బందులకు గురౌతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహిళా మేనేజర్ నిరంకుశ ధోరణి వల్ల సమస్య జఠిలమైందని రైతులు వాపోతున్నారు. గతంలో ఉన్న మాదిరి రైతు వారి వాహనాలు, ట్రాక్టర్లు, ఆటోలు, బైకులు వెళ్ళడానికి ప్రస్తుతం ఉంచిన అడ్డంకులు తొలగించాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

అత్యవసర కాన్పు.. బిడ్డ మృతి..

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మండలంలోని ద్రోణాదుల పిహెచ్‌సికి సమీపంలోని ఎస్సి కాలనీకి చెందిన జంద్రాజుపల్లి శివయ్య వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఇటీవల తన భార్య పరమేశ్వరి 2వ సారి గర్భం దాల్చడంతో చిలకలూరి పేటలోని ప్రవైట్ వైద్యశాల్లో క్రమం తప్పకుండ పరీక్షలు చేయించుకొని మందులు వాడుతున్నారు. నెలలు నిండిన ఆమెకు ద్రోణాదుల ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి చెందిన వైద్య సిబ్బంది తమ వైద్యశాలలో మహిళా డాక్టర్లు చక్కగా కాన్పులు చేస్తున్నారని, ఇక్కడ కాన్పు చేయిస్తామని చెప్పడంతో ఈ నెల 27న ఉదయం కాన్పు కోసం వైద్యశాలకు వెళ్లారు. వెళ్లిన వెంటనే అక్కడి వైద్యాధికారులు డాక్టర్ జె పద్మజ, డాక్టర్ బి డెల్ఫిన్ ఆమెను పరిశీలించారు. బిడ్డ పరిస్థితి విషమంగా ఉందని, అత్యవసరంగా కాన్పు చేయడంతో పుట్టిన బిడ్డ అప్పటికే అపస్మారక స్థితిలో ఉండటంతో మెరుగైన వైద్యం కోసం తల్లి, బిడ్డను 108 ద్వారా మార్టూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. అక్కడి వైద్యులు పరిశీలించి బిడ్డ చనిపోయి గంటపైనే అయ్యిందని తెలుపడంతో బిడ్డ తల్లి, దండ్రులు శివయ్య, పరమేశ్వరి కన్నీటి పర్యంతం అయ్యారు. ఆ దంపతులు మృత శిశువును ఇంటికి తీసుకెళ్ళి విలపించిన తీరు ప్రతి ఒక్కరిని కలిచివేసింది. ద్రోణాదుల పిహెచ్‌సిలో కాన్పులు చేయడానికి సౌకర్యాలు లేనప్పుడు తన భార్యను అన్ని వసతులు ఉన్న మరొక వైద్యశాలకు తీసుకెళ్లి ఉంటే తన బిడ్డ బ్రతికే వాడని తండ్రి శివయ్య మీడియా ముందు విలపించాడు. గ్రామీణ ప్రాంతంలో

వైద్యశాల ముందు నిరసన తెలుపుతున్న శివయ్య

అత్యవసర వైద్య చికిత్సకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, తమకు జరిగిన అన్యాయం మరెవరికి జరగకూడదని ఆరోగ్యకేంద్రం ఎదురు బైటాయించి నిరసన తెలిపాడు.

క్రిటికల్ కండిషన్‌లో వచ్చారు

వైద్యధికారి డాక్టర్ పద్మజ

కాన్పు జరిగే సమయంలో బిడ్డ మృతి చెందిన ఘటనపై వైద్యాధికారి డాక్టర్ పద్మజను 'ప్రజాశక్తి' వివరణ కోరగా ఆమె స్పందించారు. పరమేశ్వరిని వైద్యశాలకు తీసుకొచ్చే సమయానికే ఆమె పరిస్థితి విషమంగా ఉందని అన్నారు. తల్లి కడుపులో బిడ్డకు అవసరమైన ఉమ్మనీరు లేకపోవడంతో బిడ్డ పరిస్థితి విషమంగా మారిందని అన్నారు. తాము కాన్పు చేసే సమయానికి బిడ్డ ఎదురు కాళ్లతో ఉండటంతో అత్యంత నేర్పుగా కాన్పు చేశామని తెలిపారు. అలా చేయకపోతే తల్లి ప్రాణాలకు ముప్పు వాటిల్లేదని తెలిపారు. బిడ్డను బయటికి తీశాక మెరుగైన వైద్యం కోసం మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించామని తెలిపారు.

జై కిసాన్ ఆగ్రో ప్రొడక్ట్స్ మోసం

ప్రజాశక్తి - పంగులూరు

తమ కంపెనీ ఇచ్చే తైవాన్స్ స్ప్రేర్‌లు నాణ్యమైనవని, చాలా కాలం మన్నికగా పనిచేస్తాయని, ధర తక్కువగా ఉంటాయని రైతులను నమ్మబలికి నాసిరకం తైవాన్ స్ప్రేర్లు ఇచ్చి డబ్బు తీసుకెళ్లన తరువాత రైతులకు కనపడకుండా, కనీసం ఫోన్ చేస్తే సమాధానం చెప్పకుండా జై కిసాన్ ఆగ్రో ప్రొడక్ట్స్ కంపెనీ తమను మోసం చేసిందని రైతులు ఆరోపిస్తున్నారు. మంచి నాణ్యమైన పట్టలు ఇస్తామని ఒక్కో పట్ట రూ.6వేల చొప్పున డబ్బులు తీసుకొని పట్టలు ఇవ్వకుండా మోసం చేశారు. మండలంలోని అలవలపాడులో జై కిసాన్ ఆగ్రో ప్రోడక్ట్స్ కంపెనీ ఆరుగురు రైతుల దగ్గర రూ.1.56లక్షలు తీసుకెళ్లారు. ఒక్కో తైవాన్స్ స్ప్రేర్ ఖరీదు రూ.23 వేలు కాగా రూ.9 వేలు పోగా రూ.14 వే చొప్పున ఆరుగురు రైతులు దగ్గర రూ.84 వేలు తీసుకొని తైవాన్ స్ప్రేర్లు ఇచ్చారు. పైగా రెండేళ్ల గ్యారెంటీ చెప్పారు. అయితే అవి నాశరకం కావడంతో రెండు సార్లు వాడిన తర్వాత పనిచేయటం లేదని చెబుతున్నారు. మెకానిక్‌కు చెబితే ఇవి కేవలం రూ.5 వేల విలువ చేసేవేనని చెప్పారని రైతులు

INVOICE - CUM RECEIPT
JAI KISAN AGRO PRODUCTS
Flat No. 207, II Floor, Near Hero Showroom Suchitra Signels, Hyderabad - 500 039
Flat No. 330, Mogalrajpuram, Near Jammi Chettu Centre, Vijayawada - 520 001
Field Manager No. 9966739864, Customer Care No. : 9154811758

ORDER No. 6 INVOICE No. 6 INVOICE Date 6/9/25 Customer

DISCRIPTION OF GOODS

Product	Price	Qty.	Amount
Jai Kisan Agro Products	Rs. 23,000.00	1	Rs. 23,000.00
	Special Introducing Discount		Rs. 9,000.00
2 Years Guarantee	Net Purchase Amount		Rs. 14,000.00

Total Purcase Amount in Words : 14000/-

For Jai Kisan Agro Products

Acknowledgement
Delivery Date :
I have confirmed that. I received

Cash Receipt
Received with thanks the sum of Rs. 13000/-
(in words

జై కిసాన్ ఆగ్రో ప్రొడక్ట్స్ ఇచ్చిన రసీదు

తెలిపారు. దీంతో తాము వాటిని వాడకుండా మూల పడేసామని చెప్పారు. ఇదే రైతుల వద్ద ఒక్కో పట్టా రూ.6వేల చొప్పున ఒక్కో రైతుకు రెండు పట్టలు లెక్కన ఆరుగురు రైతులు వద్ద రూ.72 వేలు తీసుకొని వెళ్లారని తెలిపారు. డబ్బులు తీసుకొని మూడు నెలలు కావస్తున్న రైతులకు పట్టలు ఇవ్వలేదు. వారిచ్చిన ఫోను నెంబర్ల ప్రకారం కంపెనీ మేనేజర్, టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ అని వస్తుందని రైతులు వాపోయారు. అసలు ఆ కంపెనీ వాళ్ళు ఎక్కడ ఉన్నారో, వాళ్లను ఎలా పట్టుకోవాలో అర్థం కావడం లేదని రైతులు అంటున్నారు. పంటలు సక్రమంగా పండక, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బంది పడుతుంటే జై కిసాన్ పేరుతో తమను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఇలాంటి మోసపూరిత కంపెనీల మాటలు విని మోసపోవద్దని, తక్షణమే అధికారులు వారిని పట్టుకుని శిక్షించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు అన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

విద్యార్థికి ఎంఎల్ఎ అభినందన

ప్రజాశక్తి - చీరాల

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో నైపుణ్యం ప్రదర్శించిన ఒక్కొక్కరిని ఎంపిక చేసి శాసన సభ ప్రాంగణంలో మాక్ అసెంబ్లీలో పాల్గొనే అవకాశాన్ని కల్పించిందని తెలిపారు. చీరాల నియోజకవర్గానికి ప్రతినిధ్యం వహిస్తూ ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ 10వ తరగతి చదువుతున్న పి మోనిష్ జోయల్ మాక్ అసెంబ్లీలో ప్రతిభ కనపర్చారు. రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఆ విద్యార్థికి మెమొంటో, ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థి మోనిష్ ఎమ్మెల్యే కొండయ్యను మర్యాద పూర్వకంగా కలవడంతో విద్యార్థి ప్రతిభకు ఆయన అభినందనలు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో జరిగిన వివిధ పోటీల్లో ప్రథమ స్థానం సాధించి మాక్ అసెంబ్లీకి ఎంపికైన మోనిష్ జోయల్‌ను హెచ్‌ఎం బి సాల్మన్, ఉపాధ్యాయులు అభినందించారు.

క్రికెట్ టీం ఎంపిక ప్రారంభిస్తున్న ఎంఇఒ వీరాంజనేయులు

క్రికెట్ టీమ్ ఎంపిక

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కొండ మంజులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో మండల స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ టీం సెలక్షన్ శుక్రవారం నిర్వహించారు. ఈ క్రికెట్ టీం ఎంపిక ఎంఇఒ కె నాగభూషణం, జి వీరాంజనేయులు అధ్యక్షతన జరిగింది. ముందుగా ఎంఈఓ జి వీరాంజనేయులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ ఎంపికలో ఎస్‌జిఎఫ్ జిల్లా సెక్రెటరీ కె ప్రతిమ, ఎస్‌జిఎఫ్ మండల కో ఆర్డినేటర్ హనుమయ్య ఉపాధ్యాయుల క్రికెట్ జట్టును ఎంపిక చేశారు. ఎంపికైన జట్టు త్వరలో చీరాల డివిజన్ స్థాయిలో జరిగే పోటీలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఇమ్మడిశెట్టి అనిత పాల్గొన్నారు.

వాస్తవ లబ్ధిదారులకే ప్లాట్లు ఇవ్వాలి

ప్రజాశక్తి - చీరాల

ఆటోనగర్ స్థలాల కేటాయింపులో భారీ అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయని, స్థానిక వాస్తవ లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, మొదటి నుండి ఉన్న సభ్యులకే ప్లాట్లు కేటాయించాలని, డిపార్ట్మెంట్‌కు డీడీలు కట్టినవారు, యూనియన్‌కు చందాలు చెల్లించిన వారందరూ తమ రశీదులతో ఈ నెల 29న తహసీల్దారు కార్యాలయానికి రావాలని లబ్ధిదారులైన బిట్రా పాండురంగారావు, మరపాల రామిరెడ్డి, అయూబ్, డాకా నారపరెడ్డి, పి కొండయ్య ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. చీరాల ఆటోనగర్‌ను టింకరింగ్, వల్కనైజింగ్, గ్యాస్ వెల్డింగ్, ఎలక్ట్రీషియన్, హెచ్‌ఎం మెకానిక్ తదితర వృత్తుల కోసం ఏర్పాటు చేసినప్పటికి పారిశ్రామికవేత్తల పేరుతో డబ్బు, పలుకుబడికి లోబడి పెద్దస్థాయిలో ప్లాట్లను కేటాయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. నిజమైన లబ్ధిదారులు సమస్య పరిష్కారం కోసం తహశీల్దారు కార్యాలయంకు రావాలని కోరారు.

తుపాన్ హెచ్చరికలతో ఆందోళన

ప్రజాశక్తి - వేమూరు

ముంథా తూఫాన్ మరువక ముందే మరోక తూఫాన్ ప్రభావం వల్ల వర్షాలు పడతాయనే హెచ్చరికలతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. తుఫాన్ భయం, కోసిన పంటను ఎ విధంగా రక్షించాలనే భయంతో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం నిబంధనలతో రైతులు ఏమి చేయాలో అర్థం కాక అయోమయ స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా తగ్గించి దళారుల ద్వార బస్తా రూ.1350 కోనుగోలు చేయటం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.

ప్రజాశక్తి
శుక్రవారం 29 నవంబర్ 2025

ఎడ్ల పందాలు ప్రారంభిస్తున్న అనగాని శివప్రసాద్

రాష్ట్రస్థాయి ఎడ్ల పందేలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

సాంప్రదాయ ఎడ్ల పందాలు నిర్వహించడం అభినందనీయమని మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. మండలంలోని ఆరుంబాకలో రాష్ట్ర స్థాయి నాటు బండి ఎడ్ల పందాలు శుక్రవారం ప్రారంభించారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ మాట్లాడుతూ సంప్రదాయ పోటీలకు కృషి చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. పోటీలు న్యూ జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలకు దూర ప్రాంతాల నుంచి రైతులు తమ గిత్తలను తీసుకువచ్చారు. కార్యక్రమంలో రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి, టిడిపి మండల అధ్యక్షుడు తాత ఏడుకొండలు, నాగుల పున్నారావు, సొంటి కోటయ్య, రావూరి అప్పయ్య పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్ పున: పరిశీలించాలి

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలో రోడ్లు విస్తరణ మాస్టర్ ప్లాన్‌ను పున పరిశీలించాలని వైసిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ అన్నారు. స్థానిక వైసిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు స్థానిక మునిసిపల్ కార్యాలయంలో మేనేజర్ శ్రీనివాసన్‌కు వినతి పత్రం అందజేశారు. కొత్త మాస్టర్ ప్లాన్ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని అన్నారు. ప్రజల సమస్యలు పరిగణలోకి తీసుకొని తగిన మార్పులు చేయాలని కోరారు. కార్యక్రమంలో అక్షంతల శ్రీనివాసరావు, శ్రీరామ్ సాంబశివరావు, శ్రీరామ్ సురేష్, బొంబాయి సురేష్, అమరలింగేశ్వరరావు, అరవపల్లి మాణిక్యరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మెరుగైన విద్యుత్ అందిస్తాం

ప్రజాశక్తి - అద్దంకి

ప్రకాశం జిల్లాకు ఆర్డీఎస్ పథకం కింద రూ.650 కోట్లు మంజూరైనట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్ ఆయన పరిశీలించారు. ఆపరేటర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ముండ్లమూరు సబ్ స్టేషన్ వద్ద అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరుకు పోయిన మొండి బకాయలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. గ్రామాల్లో వ్యవసాయ, గృహ వినియోగానికి 24 గంటలు విద్యుత్ సరఫరా సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్డీఎస్ పథకం ద్వారా ఆధునికరణ చేయడం వల్ల ఫీడర్లపై బత్తిడి తగ్గుతుందని అన్నారు. జిల్లాలో నూతనంగా 7 విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఈ పాలగిరి శ్రీనివాసులు, ఎడిఇ రవికుమార్, ఎఇ చిన్న అంకబాబు, ఎల్ఐ సాంబశివరావు పాల్గొన్నారు.

వికలాంగ విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

కుర్చీల ఆటలో దివ్యాంగులు

దివ్యాంగ బాలబాలికల క్రీడా పోటీలు శుక్రవారం నిర్వహించారు. స్థానిక ప్రాథమిక పాఠశాల్లోని భవిత కేంద్రంలో రన్నింగ్, హై జంప్, మ్యూజికల్ చైర్స్, లాంగ్ జంప్, క్యారమ్స్ తదితర క్రీడా పోటీలు నిర్వహించారు. డిసెంబర్ 3న విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు 29న జిల్లా స్థయిలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రన్నింగ్‌లో వి జస్వంత్, క్యారమ్స్‌లో కె అనిల్ కుమార్, మ్యూజికల్ చైర్స్‌లో వి చరణ్ ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గెలుపొందిన విద్యార్థులను హెచ్ఎం డి రాంబాబు, సాంబయ్య నాయక్, బాలాజీ, అరుణ, టీవీ మహాలక్ష్మి, డి రవీంద్రబాబు పాల్గొన్నారు.

పండగ వాతావరణంలో మెగా పేరెంట్స్ మీటింగ్

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

జిల్లాలో డిసెంబర్ 5న నిర్వహించే మెగా పేరెంట్స్ మీటింగును పండుగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నుండి మెగా పేరెంట్స్ మీటింగ్, వరి కొనుగోలు, రైతన్న మీ కోసం వంటి అంశాలపై జెసి, ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, వ్యవసాయ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, విఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి పాఠశాల, గురుకుల పాఠశాల్లో మెగా పేరెంట్స్ కమిటీ మీటింగ్ నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ఏదైనా ఒక పాఠశాల్లో ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతారని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు అందరూ హాజరయ్యేవిధంగా చూడాలని సూచించారు. డిశంబర్ 5 కల్లా 10వ తరగతి సిలబస్ పూర్తి చేయాలని చెప్పారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతుల పండించిన వరి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని, తహశీల్దార్ సిహెచ్ పద్మావతి, ఎఒ ఎండి ఫారూఖ్ పాల్గొన్నారు.

అమృతలూరు : రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని గోవాడ రైతు సేవ కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులకు 2వేలు గోనె సంచులు, టార్పాలిన్లు వెంటనే అందజేయాలని, రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ సంస్థ పిడి వెంకటేశ్వరరావు, తహశీల్దార్, ఎంపీడీఓ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కుందేరు పారుదల కల్పించాలి

ప్రజాశక్తి - చీరాల

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

ఈపూరుపాలెం స్ట్రెయిట్‌కట్ వద్ద ఇటీవల జరిగిన కోత కారణంగా తోటవారిపాలెం, ఈపూరుపాలెం గ్రామాలు వరద ముప్పుకు గురవుతున్నాయని, స్ట్రెయిట్‌కట్ నుంచి వచ్చే వరదనీరు నేరుగా కుందేరు వైపుకు చేరడంతో అవ్వారు సుబ్బారావు, మహాలక్ష్మి కాలనీల్లో ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుందేరు, డ్రైన్ అభివృద్ధి పోరాట కమిటి నాయకులు గుమ్మడి ఏసురత్నం ఎమ్మెల్యే కొండయ్య దృష్టికి తెచ్చారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బారులో వినతి పత్రం అందజేశారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక, కుందేరు పూడికలు తీయకపోవడంతో నెలల తరబడి మురుగు నీరు నిలిచి వ్యాధులు, దుర్వాసనలు వస్తుందని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారానికి మున్సిపాలిటీ, పంచాయితీలు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కుందేరు పారుదలకు నూతన డ్రైనేజీ నిర్మాణం అవసరమని పేర్కొన్నారు. దండుబాట కాలువ ఈపూరుపాలెం స్ట్రెయిట్‌కట్ ఎన్‌హెచ్167ఎ ప్రక్కగా కుందేరులోకి నిర్మాణం చేయాలని, కారణచేడు రోడ్డు గేట్ సెంటర్, వాడరేవు రోడ్డు ప్రక్కగా కుందేరులోకి డ్రైన్ అనుసంధానం చేయాలని కోరారు. కార్యక్రమంలో 261 పైగా అర్జీలు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కౌతువరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు పాల్గొన్నారు.

వ్యవసాయాభివృద్ధికే 'రైతన్న మీ కోసం'

ప్రజాశక్తి - అద్దంకి

మాట్లాడుతున్న ఎఒ కె వెంకటకృష్ణ

మండలంలోని పులిపాడులో 'రైతన్నా - మీకోసం' కార్యక్రమం నిర్వహించారు. దర్శి కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ రైతులు వరిలో యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎఒ తిరుమలరావు ప్రభుత్వ పథకాలు వివరించారు. కార్యక్రమంలో విఎఎ విజయనిర్మల, వెటర్నరీ అసిస్టెంట్ పాల్గొన్నారు. పంచ సూత్రాల పాత్ర ఎంతో విలువైందని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మణికేశ్వరంలో రైతుల ఇంటి వద్దకు వెళ్లి కరపత్రాలు అందించారు. కార్యక్రమంలో షేక్ కరుముల్లా, లగ్గిసెట్టి అంజయ్య, విఎఎ సాయిబాబు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : మండలంలోని కుంచలవారిపాలెంలో ఎఒ ఎండి ఫరూక్ రైతులకు సలహాలు, సూచనలు అందజేశారు. పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీస్ ఇన్ ప్యాడి (కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు) గురించి తెలిపారు. కార్యక్రమంలో విఎఎ వి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

వేమూరు : మండలంలో 'మీకోసం' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పిఎసిఎస్ సొసైటీ వద్ద ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు ప్రజల నుండి అర్జీలు, ఫిర్యాదులు స్వయంగా స్వీకరించారు.

పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి - బల్లికురవ

మాట్లాడుతున్న బల్లికురవ ఎంపిడిఒ

పచ్చదనం, పరిశుభ్రత పాటించటం ప్రజలందరు బాధ్యతగా గుర్తుంచు కోవాలని క్లస్టర్ ఇంచార్జి మలినీడి గోవిందరావు అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాల్లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ అందరికీ అమ్మ లాంటి పర్యావరణాన్ని పచ్చదనంతో నింపటం అంటే ప్రకృతిని పరిరక్షించు కోవటమే నని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో హరితవనాలు సృష్టించటం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటటం తమ సామాజిక బాధ్యతగా గుర్తించాలని అన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, అచ్యుత మోహన్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న అశోక్‌కుమార్

రామిరెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి - బల్లికురవ

మండలంలోని ఉప్పుమాగులూరుకు చెందిన వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లి ప్రసాదరెడ్డి తండ్రి రామిరెడ్డి దశదినకర్మ శుక్రవారం నిర్వహించారు. వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్, వేమూరు ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబులు హాజరయ్యారు. రామిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పేకాటశిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - అద్దంకి

ముండ్లమూరు మండలంలోని శంకరాపురం, నూజిళ్ళపల్లి గ్రామాల మధ్య పొలాల్లో కోతముక్క జూదం ఆడుతున్నారని వచ్చిన సమాచారం మేరకు పేకాట శిబిరంపై దర్శి డిఎస్పి బి లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు ఎస్ఐ కె కమలాకర్ ముండ్లమూరు, తాళ్లూరు పోలీసు సిబ్బందితో శుక్రవారం దాడి చేశారు. దాడిలో పేకాట ఆడుతున్న 16 మంది జూదరులను అదుపులోకి తీసుకొన్నారు. వారి వద్ద రూ.3.18లక్షల నగదు, 21 ద్విచక్ర వాహనాలు, 19 సెల్ ఫోన్లు, 52 పేక ముక్కల ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు చాకచక్యంగా శిబిరంపై దాడి చేసి పట్టుకోవడం అభినందనీయమని అన్నారు. ఎఎస్ఐలు పివి హనుమంతరావు, ఎన్ వెంకటేశ్వరరెడ్డి, బి పవన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ బి వెంకటేశ్వరరావు, ఎ అంకారావు, కె కృష్ణదాసు, పి ఏడుకొండలు, కానిస్టేబుల్ పి మహేష్, ఎన్ మరియ బాబు, పి పున్నారావు, ఎస్‌వి నారాయణ, కె బాబురావు, కె అంజిబాబును ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందించారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ ఎన్ రామలక్ష్మి

మెగా జాబ్‌మేళాతో ఉద్యోగాల కల్పన

ప్రజాశక్తి - రేపల్లె

ఎన్నో జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ముందు ఉంటుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏబిఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల సంయుక్తంగా మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఆక్సిస్ బ్యాంక్, గ్రైంట్ క్లౌడ్ టెక్నాలజి, టెక్షెన్స్ ఇన్నోవేషన్, వెబ్ ల్యాబ్ టెక్నాలజీస్ హెటిరో లాబ్స్, బిఎస్‌జి ఎంటర్‌ప్రైజెస్, డాక్టర్ రెడ్డీస్, ముత్తూట్ ఫైనాన్స్ హీరో మోటర్స్, ఆర్బిఎల్ బ్యాంక్ మొదలైన 17 కంపెనీలు విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ రామలక్ష్మి, స్కిల్ డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్ మాధవి, తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, జనసేన ఇన్‌ఛార్జి మత్తి భాస్కరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కట్ట మంగా, బిజెపి ప్రెసిడెంట్ గుప్తా, ప్రశాంత్, నేషనల్ కెరీర్ సర్వీస్ యంగ్ ప్రొఫెషనల్ హారిక సౌగంధి, కో ఆర్డినేటర్ రవికుమార్, జిల్లా ప్లేస్మెంట్ అధికారి శ్రీనివాస్, ఎపి ఎస్ఎస్డిసి సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు హార్వెస్ట్ వేసుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

రైతులు వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా తమ పంటను హార్వెస్ట్ చేసుకోవాలని ఎంపిడిఒ సిహెచ్ రవి కుమార్ సూచించారు. పేటేరులో వరి కొనుగోలు కేంద్రం ఎఒ మహేష్ బాబుతో కలసి పరిశీలించారు. వరి కొనుగోలు కేంద్రంలో ఉండాల్సిన ప్రాథమిక పరికరాలు పరిశీలించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ సూర్య ప్రకాష్, ఎఒ అవ్వారి మహేష్ బాబు, ఆర్ఎస్‌కె ప్రతినిధి రాయల్ బాబు, కొనుగోలు కేంద్రం ప్రతినిధి పడమటి వినోద్ పాల్గొన్నారు.

'మార్కాపురం జిల్లా' ఆమోదంపై

సిఎంకు మాగుంట కృతజ్ఞతలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లాను ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కృత జ్ఞతలు తెలియజేశారు. గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాలతో ప్రకాశం జిల్లా ఏర్పడిందని, అధిక శాతం ప్రజలు వ్యవసాయం, వ్యవసాయం, వ్యవ సాయ కూలి పనులపై జీవిస్తున్నారన్నారు. అన్ని రంగాలలో ఇంకా వెనుకబడి ఉందని, ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలుకు ఈ ప్రాం తాలకు ఎక్కువ దూరమై ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అని, ఈ ప్రాంత అభివద్ధికి కొత్త జిల్లా ఆవశ్యకతను 2024లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని తాను కోరానన్నారు. సిఎం ఆదేశాల మేరకు రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కలెక్టర్‌ను నిర్దిష్ట సిఫార్సులు ప్రభుత్వానికి పంపాలని కోరారన్నారు. మార్కాపురం సబ్ కలెక్టర్‌ను కలిసి కొత్త జిల్లా ఆవశ్యకతకు సంబంధించిన అన్ని విషయాలు తెలపాలని, ఆ ప్రాంత నాయకులు, ప్రజలు, అన్ని రంగాల వారిని తాను కోరానన్నారు. ఈ ప్రాంత వెనుకబాటు తనాన్ని, ప్రజల చిరకాల వాంఛను గుర్తించి, గత ఎన్నికల ప్రచారంలో మార్కాపురం కేంద్రంగా జిల్లాను తప్పక ఏర్పాటు చేస్తానని ఇచ్చిన మాట నిలబెట్టు కున్నారన్నారు. మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లాను ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

జర్నలిస్టుల అక్రిడిటేషన్స్ 2 నెలలు పొడిగింపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో కాలపరిమితిని మరో రెండు నెలల పాటు డిసెంబర్ 1 నుండి 2026 జనవరి 31, 2026 వరకు పొడిగించినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కెఎస్.విశ్వనాథన్ తెలిపారు. జనవరి 31 లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింప ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం నవంబర్, 30 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో రెండు నెలలు పాటు డిసెంబర్ 1 నుండి 2026 జనవరి 31 వరకు పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని ఆయన తెలియజేశారు.

పబ్లిక్ పరీక్షల ఫీజు గడువు పెంపు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

మార్చ్ 2026లో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు గడువు పెంచినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అత్తోట కిరణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలల నుంచి వస్తున్న దష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎటువంటి అపరాధ రుసుము లేకుండా డిసెంబర్ 6 లోపు, రూ 50 అపరాధ రుసుముతో డిసెంబర్ 9 లోపు, రూ.200 అపరాధ రుసుముతో డిసెంబర్ 12 లోపు, రూ.500 అపరాధ రుసుముతో డిసెంబర్ 15 లోపు చెల్లించాలని పేర్కొన్నారు.

ఖేలో ఇండియాలో విద్యార్థి మహేష్‌కి వెండి పతకం..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఖేలో ఇండియా పోటీల వేదికపై ఆంధ్ర కేసరి యూనివర్సిటీ విద్యార్థి ఎన్. వెంకట మహేష్ వెండి పతకం సాధించాడు. రాజస్థాన్ రాష్ట్రంలోని బిఖనూర్‌లో ఈ నెల 24 నుంచి 29 వరకు జరుగుతున్న జాతీయ స్థాయి పోటీల్లో నిర్వహించిన 79 కిలోల వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో అంచెలంచెలుగా ముందుకు సాగుతూ రన్నర్‌గా నిలిచి వెండి పతకాన్ని తన కైవసం చేసుకున్నట్లు శుక్రవారం నాడు యూనివర్సిటీ యాజమాన్యం ప్రకటించింది.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో

మెడల్స్ సాధించడం అభినందనీయం

- జాతీయస్థాయిలో జరిగే క్రీడల్లో మరింత ఉత్తమ ప్రదర్శన కనబరచాలి..
- ఎస్పీ బి.ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జాతీయ స్థాయిలో జరగనున్న క్రీడల్లో మరింత ఉత్తమ ప్రదర్శన కనబరచాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ విద్యార్థులకు సూచించారు. 2025 నవంబర్ నెలలో శ్రీకాకుళం, కోనసీమ జిల్లాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి 69వ ఎస్‌జిఎఫ్‌ఐ క్రీడా పోటీలలో మెడల్స్ సాధించిన బాపట్ల పట్టణంలోని లిటిల్ ఏంజెల్స్ పాఠశాల విద్యార్థులు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని జిల్లా ఎస్పీ మెడల్స్‌తో సత్కరించి అభినందించారు. 9వ తరగతి చదువుతున్న జి. బాల సాయి మణిదీప్ శ్రీకాకుళం జిల్లా పలాసలో జరిగిన అథ్లెటిక్స్‌లో 400 మీటర్ల పరుగుపందెంలో అండర్-14 కేటగిరీలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించాడు. కోనసీమలో జరిగిన ఫెన్సింగ్ క్రీడలో అండర్-17 కేటగిరీలో 10వ తరగతి చదువుతున్న ఎస్. కిరణేశ్వర రెడ్డి గోల్డ్ మెడల్ సాధించాడు. 9వ తరగతి చదువుతున్న వి. ప్రణతి లక్ష్మి సాయి శ్రీ అండర్-17 కేటగిరీలో బ్రాంజ్ మెడల్ సాధించింది. వీరు 2024 నవంబరులో నంద్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి 68వ ఎస్‌జిఎఫ్‌ఐ పోటీలలో కూడా బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ ముగ్గురు విద్యార్థులు డిసెంబర్ నెలలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరగనున్న 69వ జాతీయ స్థాయి ఎస్‌జిఎఫ్‌ఐ క్రీడా పోటీలకు అర్హత సాధించారు.

నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే అనునిత్యం అంకితభావంతో సాధన చేస్తేనే విజయాలు సాధించగలమని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ విద్యార్థులకు తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో మెడల్స్ సాధించిన లిటిల్ ఏంజెల్స్ పాఠశాల విద్యార్థులను ఆయన హృదయపూర్వకంగా అభినందించారు. విజయం సాధించే నైపుణ్యాన్ని, క్రమశిక్షణను విద్యార్థుల్లో పెంపొందించిన పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలు మన శారీరక దఢత్వాన్నే కాకుండా మనసుకు ప్రశాంతతను, ఏకాగ్రతను, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, విద్య జ్ఞానాన్ని అందించి భవిష్యత్తును నిర్మించే శక్తిని ఇస్తుందని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రావీణ్యతను సాధించిన విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునే సామర్థ్యం పెంపొందించుకుంటారని తెలిపారు. జాతీయ స్థాయిలో జరగనున్న క్రీడా పోటీలలో కూడా ఇదే విధంగా అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా ప్రతిష్ఠను మరింతగా పెంచాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జి. రమేష్, పి.ఇ.టి ఆర్. గోపీచంద్, ఇతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే సహించం..

- మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ విజయవంతానికి కృషి
- ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు చర్యలు
- అధికారులకు కలెక్టర్ రాజాబాబు ఆదేశం

వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న అధికారులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వచ్చే నెల 5వ తేదీన జరిగే మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయటంపై ఇప్పటినుంచే దష్టి సారించాలని కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. ఈ విషయంపై శుక్రవారం ప్రకాశం భవనం నుంచి అన్ని మండలాల ఎంపిడిఒలు, డిఒలు, ఎంఈఒలు, క్లస్టర్ హెచ్‌ఎంలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన మార్గదర్శకాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, దాతలను, ప్రోటోకాల్ ప్రకారం అతిథులను ఆహ్వానించడంలో ఎలాంటి లోపం ఉండకూడదన్నారు. పాఠశాల ప్రాంగణం, పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించటంతో పాటు వారి సూచనలు, సలహాలను కూడా తీసుకోవాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు రాబోయే వంద రోజులలో అమలు చేయనున్న విద్యా ప్రణాళికను కూడా తల్లిదండ్రులకు వివరించి, ఉత్తమ ఫలితాలు రాబట్టడంలో వారు సహకరించేలా కోరాలని విద్యాధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. కేవలం చదువుపైనే కాకుండా విద్యార్థుల సమగ్ర అభివద్ధి, పాఠశాలలో మౌలిక సదుపాయాల నిర్వహణపైనా ప్రధానోపాధ్యాయులు దృష్టి సారించాలన్నారు. సురక్షిత తాగునీరు విద్యార్థులకు అందించాలని పునరుద్ఘాటించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ వంటి పత్రాల కోసం వాట్సప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సేవలపైనా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ నిర్దేశించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఏ. కిరణ్ కుమార్, జడ్పీ సిఈఒ బి.చిరంజీవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను తక్షణమే పరిష్కరించాలి..

సంయుక్త కలెక్టర్ భావన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజల ఇబ్బందులను గుర్తించి వారి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట తెలిపారు. ఎస్టీలు, విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమం నాల్గోశుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. అన్ని మండల తహసిల్దారులతో వీక్షణ సమావేశం ద్వారా ఆమె మాట్లాడారు. జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి తక్షణమే పరిష్కార మార్గం చూపారు. మిగిలినవి సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, విచారించాలని ఆదేశించారు.

మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ భావన

ప్రజల అర్జీలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. పీజీ ఆర్ఎస్ లో నమోదైన ప్రతి అర్జీని తక్షణమే పరిష్కరించాలన్నారు. డిసెంబర్ ఒకటో తేదీన పింఛన్ నగదు పంపిణీకి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. బ్యాంకుల నుంచి తక్షణమే నగదు డ్రా చేసుకుని పింఛన్ పంపిణీ సిబ్బందికి ఇవ్వాలన్నారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. తుపాను హెచ్చరిక నేపథ్యంలో సిబ్బంది జాగ్రత్తలు వహించాలన్నారు. ఒకటో తేదీన నూరు శాతం పింఛన్ నగదు పంపిణీకి ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. గత నెలలో మిగిలిన నగదును వెంటనే చెల్లించాలన్నారు. ఇతర కారణాలతో లబ్ధిదారుడు అందుబాటులో లేకపోతే మిగిలిన నగదును సిబ్బంది తక్షణమే తిరిగి చెల్లించాలన్నారు.

బాపట్ల జిల్లా నుంచి అద్దంకి నియోజకవర్గంలోని ఐదు మండలాలు విడిపోతున్నాయని డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్ తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన గజిట్ నోటిఫికేషన్ ను అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రదర్శనకు ఉంచాలన్నారు. ప్రభుత్వ ప్రకటనలు ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు. అలాగే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.